మా కలం - సామాన్యుడి బలం

స్వర్ణసాగరం

జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944

vkdvijay09@gmail.com



మా కలం - సామాన్యుడి బలం

స్వర్ణసాగరం



www.swarnasagaram.in

జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 88 | ఆదివారం 16 మార్చి 2025 | శుక్రవారం 28 మార్చి 2025 | వెల : 2-00


## పుష్కరాల్లోపే

# పోలవరం



- ఇప్పటికి రూ.829 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాలో వేసిన ఘనత తమ ప్రభుత్వానిదని
- పోలవరంలో నీళ్లు వదిలే ముందే, 2027 నవంబర్ నాటికి పునరావాసం పూర్తి చేస్తాం
- రాజకీయ వివక్షతో పోలవరం.. ప్రాజెక్టుకు తీవ్ర నష్టం
- ఇప్పటికి 73 శాతం పనులు పూర్తి
- గత పాలకుల అహంభావంతో ప్రాజెక్టుకు శాపం
- సీఎం చంద్రబాబు

**స్వర్ణసాగరం అమరావతి**

2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ఇప్పటికి రూ.829 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాలో వేసిన ఘనత తమ ప్రభుత్వానిదని చంద్రబాబు అన్నారు. పోలవరంలో నీళు వదిలే ముందే, 2027 నవంబర్ నాటికి పునరావాసం పూర్తి చేస్తామని కూడా సీఎం చంద్రబాబు తేల్చిచెప్పారు. పోలవరం ప్రాజక్టులో భూములు కోల్పోయిన బాధితులకు పునరావాసాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తామన్నారు. మన ఎన్డీయే ప్రభుత్వం వచ్చిందని, సకాలంలో ప్రాజెక్టు పూర్తి చేసుకుందామని అన్నారు. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటామని నిర్మాణంలో ఆలస్యం వల్ల హైడల్ ప్రాజెక్టు వ్యయం భారీగా పెరిగిందని చంద్రబాబు చెప్పారు. వైఎస్ జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోలవరం నిర్వాసితులకు రూ.10 లక్షల పరిహారం ఇస్తానన్న విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. అధికారంలోకి - మిగతా3లో



## వైసీపీ హయాంలో

# బడా స్కాం

- మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్
- గత జగన్ ప్రభుత్వంలో కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలను హరించారు
- ఆరు నెలల్లో నాటుసారాను పూర్తిగా నిర్మూలించాలన్న ఉద్దేశంతో నవోదయం 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం
- మే 1వ తేదీ నాటికి రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

**స్వర్ణసాగరం కృష్ణా**

నాటుసారా రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు 2016లో తొలిసారిగా నవోదయం కార్యక్రమాన్ని ప్రారంభించామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత శాఖాధికారులతో ఇవాళ(గురువారం) మంత్రి కొల్లు రవీంద్ర - మిగతా3లో

## పిఠాపురం అభివృద్ధిలో

# మరో ముందడుగు



- పిఠాపురం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలి
- క్షేత్ర స్థాయిలో పురోగతిని పరిశీలించాలి
- నియోజకవర్గం అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరుస్తున్నామని స్పష్టం

**స్వర్ణసాగరం అమరావతి**

పిఠాపురం అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగానే కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు పర్యటించారు. పిఠాపురం అభివృద్ధి పనులపై ఇవాళ(గురువారం) అధికారులతో పవన్ కల్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. పిఠాపురం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి వారం సమీక్ష చేపట్టాలి... క్షేత్ర స్థాయిలో - మిగతా3లో



## భారత సాయాన్ని గుర్తుచేసిన మోదీ..

- బంగ్లా తాత్కాలిక అధినేతకు ప్రధాని మోదీ లేఖ..
- యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస
- ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు
- మన ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాది వేసిన మన ఉమ్మడి చరిత్ర, త్యాగాలకు ఈ రోజు నిదర్శనంగా నిలుస్తుంది
- బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం స్ఫూర్తి మన సంబంధానికి మార్గదర్శక కాంతిలా కొనసాగుతోంది

## బీసీ హాస్టల్ విద్యార్థి

# దుర్మరణం బాధాకరం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- వార్డెన్ సస్పెన్షన్ కు ఆదేశం
- విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోండి
- తల్లిదండ్రుల కంట కన్నీరు రానీయొద్దు : మంత్రి సవిత



**స్వర్ణసాగరం అమరావతి**

గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు బీసీ హాస్టల్ విద్యార్థి కిశోర్ చెరువులో పడి దుర్మరణం పాలవ్వడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థి మృతిపై విచారకరమని ఆవేదన వ్యక్తంచేస్తూ, విద్యార్థులపై పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ వార్డెన్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పల్నాడు జిల్లా వెందుర్తి మండలం గంగలకుంట గ్రామానికి చెందిన - మిగతా3లో



## వరల్డ్ నెంబర్ వన్ కుబేరుడిగా మళ్లీ ఎలాన్ మస్క్

- ఎలాన్ మస్క్ నికర సంపద విలువ రూ.35 లక్షల కోట్లు
- టెస్లా షేర్ల పెరుగుదలే ప్రధాన కారణం
- ట్రంప్ మళ్లీ పగ్గాలు చేపట్టాక అమెరికన్ బిలియనీర్ల సంపద వృద్ధి
- మస్క్ నికర విలువ 82% పెరిగి మొత్తం సంపద 420 బిలియన్ డాలర్లకు చేరుకుందని ఒక నివేదిక

# ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటా

- ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- పేదలతో తానుండాలనేదే తన జీవితాశం
- నూటికి నూరు శాతం పేదల్నిపైకి తీసుకొచ్చేందుకే పీ4ను మార్చి 30వ తేదీ నుంచి చేపడుతున్నాం
- పేదరికంలో ఉన్న ప్రతీ ముస్లిం కుటుంబాన్ని ఆర్థికంగాపైకి తీసుకొస్తాం
- మత సామరస్యాన్ని కాపాడుతూ.. ముస్లిం మైనార్టీలను అన్ని విధాలాపైకి తీసుకొస్తాం



**స్వర్ణసాగరం విజయవాడ**

తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి మైనార్టీలకు అండగా ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వారి సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. గురువారం సాయంత్రం విజయవాడలో ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇచ్చింది. ఈ కార్యక్రమం లో సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పేదలతో తానుండాలనేదే తన జీవితాశమయని ఆయన పేర్కొన్నారు. నూటికి నూరు శాతం పేదల్నిపైకి తీసుకొచ్చేందుకే పీ4ను మార్చి 30వ తేదీ నుంచి చేపడుతున్నామని ఆయన వివరించారు. పేదరికంలో ఉన్న ప్రతీ ముస్లిం కుటుంబాన్ని ఆర్థికంగాపైకి తీసుకొస్తామన్నారు. అలాగే వక్ఫ్ బోర్డు ఆస్తులని కాపాడతామని ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మత సామరస్యాన్ని - మిగతా3లో



## రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలోనే మరణిస్తాడు

- ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ సంచలన వ్యాఖ్యలు
- ఆయన మరణంతో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం కూడా ముగుస్తుంది
- పుతిన్ తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారంటూ గతకొంత కాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే.
- యుద్ధం ఆపేందుకు రష్యాపై ఒత్తిడి తీసుకురావాలని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి

మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2020/1506



# భార్య అలా బెదిరించినా సరే విడాకులు తీసుకోవచ్చు!

**ముంబై:** విడాకులు తీసుకోవడానికి సంబంధిత చట్టాలు.. అందులోని సెక్షన్లు కారణాలేంటన్నదానిపై స్పష్టత ఇచ్చాయి. అయితే సందర్భం దొరికినప్పుడల్లా ఆ సెక్షన్ల విస్తృత పరిధిపై తమ తీర్పులు.. ఆదేశాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తుంటాయి న్యాయస్థానాలు. ఈ క్రమంలోనే తాజాగా విడాకులకు సంబంధించిన బాంబే హైకోర్టు ఓ సంచలన తీర్పు వెల్లడించింది.

జీవిత భాగస్వామి ఇద్దరిలో ఎవరైనా సరే బలవన్మరణానికి పాల్పడతానని బెదిరించినా.. లేదంటే అలాంటి ప్రయత్నం చేసినా.. అది హింస కిందకే వస్తుందని, హిందూ వివాహ చట్టం, 1955 లోని సెక్షన్ 13(1) ప్రకారం విడాకులు మంజూరు చేయొచ్చని బాంబే హైకోర్టు తీర్పు వెల్లడించింది. తన భార్య ఆత్మహత్య చేసుకుంటానం టోందని.. తనను,తన కుటుంబాన్ని జైలుకు పంపిస్తానని బెదిరిస్తోందని ఓ వ్యక్తి కోర్టును ఆశ్రయించాడు. ఇక ఆమెతో కలిసి కాపురం చేయలేనని.. తనకు విడాకులు మంజూరు చేయాలని ఫ్యామిలీ కోర్టును కోరాడు. అక్కడి అతనికి ఊరట దక్కగా.. ఆ తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయిం చింది. ఆమె కేవలం తాను చనిపోయి భర్త కుటుంబాన్ని జైలుకు పంపిస్తానని మాత్రమే బెదిరించడం లేదు.. బలవన్మరణానికి పాల్పడతానని చెబుతోంది కూడా. జీవిత భాగస్వాముల్లో ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే అది అవతలి వాళ్లను హింసించడమే అవుతుంది. కాబట్టి విడాకులు మంజూరు చేయొచ్చు అని బాంబే హైకోర్టు ఔరంగాబాద్ బెంచ్ న్యాయమూర్తి ఆర్ఎం జోషి తీర్పు వెల్లడించారు. మహారాష్ట్రకు




చెందిన సదరు వ్యక్తికి 2009లో వివాహం జరిగింది. ఆ జంటకు ఓ పాప. అయితే భార్య తరపు బంధువుల రాకతో తమ కాపురం కుప్పకూలిందని విడాకుల పిటిషన్‌లో పేర్కొన్నాడతను. గర్భంతో ఉన్న భార్య తనను వీడి వెళ్లిపోయిందని.. అప్పటి నుంచి తిరిగి రాలేదు. అయితే కొంతకాలం తర్వాత తప్పుడు కేసులతో ఆమె అతన్ని బెదిరించసాగింది. ఈ క్రమంలోనే సూసైడ్ చేసుకుని.. ఆ నేరాన్ని భర్త కుటుంబంపై నెట్టేస్తానని బెదిరించింది. ఇందుకు సంబంధించిన సాక్ష్యాలు, ఆధారాలను కోర్టుకు సమర్పించిన భర్త చివరకు ఫ్యామిలీ కోర్టు నుంచి కిందటి నెలలో విడాకులు పొందగలిగాడు. భార్య ఆ తీర్పును సవాల్ చేయగా.. బాంబే హైకోర్టు తాజాగా ఆ తీర్పును సమర్థించింది.

# భారత సాయాన్ని గుర్తుచేసిన మోదీ..

షేక్ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస చర్చనీయాంశంగా మారింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక నివేదికల ప్రకారం, ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు జరిగాయంటేనే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే చిరకాల మిత్రులైన భారత్, బంగ్లాల మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. ఇలాంటి సమయంలో స్నేహ హస్తం అందించేందుకు ఇండియా ఎల్లప్పుడూ సిద్ధమనే సంకేతం పంపిస్తూ బంగ్లాదేశ్ 53వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. అందులో ఏముందంటే..





**భారత సాయాన్ని గుర్తుచేసిన మోదీ..**

బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అవిచ్ఛిన్న స్ఫూర్తిని భారతదేశం-బంగ్లాదేశ్ సంబంధాలకు పునాదిగా అభివర్ణించారు. ఆ దేశ స్థాపనలో భారతదేశం పాత్రను బంగ్లాదేశ్‌కు గుర్తు చేశారు. బంగ్లాదేశ్ లో షేక్ ముజిబురాహ్మాన్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో లేఖలో విముక్తి యుద్ధం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇంకా ఆ లేఖలో ఏముందంటే, "బంగ్లాదేశ్ జాతీయ దినోత్సవం సందర్భంగా మీకు, బంగ్లాదేశ్ ప్రజలకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. మన ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాది వేసిన మన ఉమ్మడి చరిత్ర, త్యాగాలకు ఈ రోజు నిదర్శనంగా నిలుస్తుంది. బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం స్ఫూర్తి మన సంబంధానికి మార్గదర్శక కాంతిలా కొనసాగుతోంది. ఇది బహుళ విధాలుగా వృద్ధి చెంది మన ప్రజలకు స్పష్టమైన ప్రయోజనాలను కలిగించింది. శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ఉమ్మడి ప్రయోజనాలు, ఆందోళనలు పరస్పరం భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లేందుకు మేం కట్టుబడి ఉన్నాం" అని రాశారు.

**ఇండియాతో మైత్రికి బంగ్లా తహతహ..**

షేక్ హసీనా బంగ్లాదేశ్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినప్పటి నుంచి ఆ దేశంలో హిందూ మైనార్టీలపై దాడులు పెరిగాయి. ఈ దాడులను భారత్ ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ ఆందోళనలు వ్యక్తంచేస్తుండటంతో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు పలుచబడ్డాయి. అయినప్పటికీ భారత్- బంగ్లా మైత్రిని నిలబెట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నాయి. ఇందులో భాగంగానే బంగ్లాదేశ్ విదేశాంగశాఖ సలహాదారు ఏప్రిల్ 3-4 మధ్య థాయ్‌లాండ్‌లో జరగనున్న ఏడు దేశాల 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' (బిమ్‌స్టెక్) సమావేశంలో మోదీతో యూనస్ ద్వైపాక్షిక భేటీ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

# 'నేను పెళ్లి చేసుకోలేదు.. బతికిపోయా'

## మీరట్ ఘటనపై బాగేశ్వర్ బాబా

**లక్నో:** 'థ్యాంక్ గాడ్. నేను పెళ్లి చేసుకోలేదు. లేదంటే'.. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో మర్చంట్ నేవీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్ హత్య కేసుపై బాగేశ్వర్ బాబాగా ప్రచారంలో ఉన్న ధీరేంద్ర కృష్ణ శాస్త్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రేమించి పెళ్లాడిన భర్త సౌరభ్ రాజ్‌పుత్‌ను ప్రియుడు సాహిల్ సాయంతో కట్టుకున్న భార్య ముస్కాన్ దారుణంగా హత్య చేసి,ముక్కలు చేసిన ఘటన సంచలనం సృష్టించింది. తమ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే నెపంతో ప్రియుడితో కలిసి భర్త అడ్డు తొలగించుకుంది. అనంతరం, ప్రియుడి సాయంతో ముస్కాన్ తన భర్త సౌరభ్ రాజ్ మృతదేహాన్ని 15 ముక్కలుగా నరికి శరీర భాగాన్ని బులుగు రంగు ప్లాస్టిక్ డ్రమ్ములో దాచి పెట్టి పైన సిమెంటుతో కప్పిపెట్టారు. దారుణం వెలుగులోకి రావడంతో పోలీసులు నిందితుల్ని కటకటాల్లోకి నెట్టారు. ఈ నేపథ్యంలో సౌరభ్ రాజ్ ఘటనపై ఓ కార్యక్రమంలో పాల్గొన్న ధీరేంద్ర కృష్ణ శాస్త్రి స్పందించారు. ప్రియుడి సాయంతో భర్తను హతమార్చిన ఘటనను ఉదహరించారు. 'ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. తల్లి దండ్రులు వారి పిల్లల్ని సరిగ్గా పెంచలేదు. వారి పెంపకంలో లోపాలు కనిపిస్తున్నాయి. అందుకే తల్లిదండ్రులు వారి పిల్లలకు విలువల్ని నేర్పించాలి. ఇందుకోసం శ్రీరామ చరిత్మానస్ బోధనలను పాటించాలని సూచించారు. 'ప్రస్తుతం మనదేశంలో బ్లూ డ్రమ్ బాగా పాపులరైంది. చాలా మంది భర్తలు షాక్‌లో ఉన్నారు. థ్యాంక్ గాఢ్.నేను పెళ్లి చేసుకోలేదు' అని నవ్వుతూ ప్రతిస్పందించారు. మీరట్ ఘటన దురదృష్టకరం. క్షీణిస్తున్న కుటుంబ వ్యవస్థ, పాశ్చాత్య సంస్కృతి, వివాహిత స్త్రీ,



పురుషుల వ్యవహారాలు కుటుంబాలను నాశనం చేస్తున్నాయి. అందుకే ఉన్నతవంతమైన కుటుంబాన్ని నిర్మించేందుకు ప్రతి భారతీయుడు శ్రీరామచరిత్మానస్‌ను ఆచరించాలని కోరారు.

## మూడు మార్గాల్లో ఆర్ఆర్‌టీఎస్ సేవలు

**చెన్నై:** రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా, గంటకు 160 కి.మీ హైస్పీడ్‌తో పరుగులు తీసే రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ (ఆర్ఆర్‌టీఎస్) మార్గాల అభివృద్ధికి సాధ్యాసాధ్యాలపై నివేదిక సిద్ధం చేసేందుకు చెన్నై మెట్రోరైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) టెండర్లు ఆహ్వానించింది. రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో ఈ నెల 14న ఆర్థిక మంత్రి తంగం తెన్నరసు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో.. విస్తృతమైన పట్టణీకరణ పరిగణలోకి తీసుకొని అతి వేగంతో కూడిన రైలు రవాణా అభివృద్ధి చేసేలా సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయనున్నట్లు ప్రకటించారు. ఆ ప్రకారం, చెన్నై-దిండివనం-విల్లుపురం, చెన్నై-కాంచీపురం-వేలూరు కోయంబత్తూర్-తిరుప్పూర్-ఈరోడ్-సేలం తదితర మూడు మార్గాల్లో సీఎంఆర్ఎల్ సర్వే చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో, ఆర్ఆర్‌టీఎస్ రైలు రవాణా సేవల సాధ్యాసాధ్యాలను



అధ్యయనం చేసి నివేదిక అందించే సంస్థ ఎంపికకు సీఎంఆర్ఎల్ టెండర్లు ఆహ్వానించింది. చెన్నై-చెంగల్పట్టు మీదుగా దిండివనం వరకు 160 కి.మీ వేగంతో ఆర్ఆర్‌టీఎస్ రైలు నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అలాగే, చెన్నై-కాంచీపురం మార్గంగా వేలూరుకు 160 కి.మీ వేగంతో, కోవై నుంచి తిరుప్పూర్, ఈరోడ్ మీదుగా సేలంకు హైస్పీడ్ రైళ్లు నడుపనున్నారు. కాగా, గంటకు అధికంగా 160 కి.మీ వేగంతో వెళ్లేలా ఆర్ఆర్‌టీఎస్ రవాణా ఢిల్లీ-మీరట్ మధ్య అందుబాటులో ఉంది.

## యూట్యూబర్స్, రీల్స్ చేసే వారికి షాకింగ్ న్యూస్.. అక్కడికి నో ఎంట్రీ..



ప్రపంచంలో ఎక్కడా దొరకని సోషల్ మీడియా సరుకు మన భారతదేశంలోనే దొరుకుతుంది. పూసలు అమ్ముకునే వారిని, బిచ్చగత్తెను కూడా సెలెబ్రిటీని చేసే సత్తా మన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఉంది. ఓ సెల్‌ఫోన్ చేతిలో పట్టుకుని.. ఎక్కడ పడితే అక్కడ.. ఎవర్ని పడితే వారిని వీడియోలు తీసేస్తూ ఇన్‌ఫ్లుయెన్సర్లు రచ్చ చేస్తూ ఉన్నారు. వ్యూస్, లైకుల కోసం ఆఖరికి గుళ్లను కూడా వదలటం లేదు. వీడియోలు తీసే నెపంతో పవిత్ర స్థలాల్లో కూడా పిచ్చి పిచ్చి పనులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాలు కేధార్‌నాథ్-బద్రీనాథ్ సంచలన నిర్ణయం తీసుకున్నాయి. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు గుడి ప్రాంగణంలోకి అనుమతి నిషేధించాయి. మరికొన్ని రోజుల్లో చార్ ధామ్ యాత్ర మొదలవుతుంది. ఏప్రిల్ 3 అక్షయ తృతీయ సందర్భంగా గంగోత్రి, యమునోత్రి గుడి తలుపులు తెరుకుంటాయి. అప్పటినుంచి చార్ ధామ్ యాత్ర మొదలవుతుంది. మే 2వ తేదీన కేధార్‌నాథ్ గుడి తలుపులు తెరుచుకుంటాయి. అనంతరం మే 4వ తేదీన బద్రీనాథ్ గుడి తలుపులు తెరుచుకుంటాయి. ఈ నేపథ్యంలోనే పూర్తి స్థాయి చార్ ధామ్ యాత్ర మొదలవుతుంది. యాత్రకు వచ్చే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల విషయంలో కేధార్‌నాథ్-బద్రీనాథ్ పండ సమాజ్ కఠినంగా వ్యవహరించాలని భావిస్తోంది. గుడి ప్రాంగణంలోకి వారికి అనుమతి నిషేధించింది. ఎవరైనా గుడి ప్రాంగణంలో వీడియోలు తీస్తూ కనిపిస్తే.. దర్శనం అవ్వకుండానే వెనక్కు పంపేస్తామని స్పష్టం చేసింది. ఏప్రిల్ 30 నుంచి సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై నిషేధం ఉంటుంది. ఈ కొత్త రూలుకు సంబంధించి కేధార్‌నాథ్-బద్రీనాథ్ పండ సమాజ్ ప్రభుత్వంతో చర్చించింది. ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించింది. ఇక, యాత్ర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండానికి అన్ని ఏర్పాట్లు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. యాత్ర జరిగే మొత్తం 10 కిలోమీటర్ల పరిధిలో పోలీస్ పహారా ఉండనుంది. పోలీసులు బైకులపై తిరుగుతూ భక్తుల యోగక్షేమాలు తెలుసుకుంటారు. అవసరమైన వారికి సాయం చేస్తారు. చార్ ధామ్ యాత్ర కోసం కేవలం ఆరు రోజుల్లో 9 లక్షల మంది భక్తులు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.

## రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలోనే మరణిస్తాడు



**న్యూ ఢిల్లీ :** ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ షాకింగ్ కామెంట్స్ చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలోనే మరణిస్తాడంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మరణంతో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం కూడా ముగుస్తుందంటూ వ్యాఖ్యానించారు. పారిస్‌లో బుధవారం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో సమావేశం అనంతరం జెలెన్‌స్కీ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'అతను (పుతిన్‌ను ఉద్దేశిస్తూ) త్వరలో చనిపోతాడు. ఇది నిజం. ఆయన మరణంతో రెండు దేశాల మధ్య యుద్ధం ముగుస్తుంది' అని విలేకరులతో జెలెన్‌స్కీ అన్నారు. పుతిన్ తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారంటూ గతకొంత కాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రచారం నేపథ్యంలో జెలెన్ స్కీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.మరోవైపు ఇరుదేశాల మధ్య శాంతి నెలకొనడం రష్యాకు ఇష్టం లేదని జెలెన్‌స్కీ ఈ సందర్భంగా ఆరోపించారు. యుద్ధం ఆపేందుకు రష్యాపై ఒత్తిడి తీసుకురావాలని ప్రపంచ దేశాలకు ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా, అమెరికా ప్రతిపాదించిన పాక్షిక కాల్పుల విరమణకు ఉక్రెయిన్ ఇప్పటికే ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ విషయంలో రష్యాను ఒప్పించేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. అమెరికా ప్రతినిధులు సౌదీ అరేబియా వేదికగా రష్యాతో చర్చలు జరుపుతున్నారు.

## వరల్డ్ నెంబర్ వన్ కుబేరుడిగా మళ్లీ ఎలాన్ మస్క్.

ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా ఎలాన్ మస్క్ తిరిగి తన స్థానాన్ని కైవసం చేసుకున్నారు. టెస్లా స్టాక్ విలువ పెరగడంతో ఎలాన్ మస్క్ సంపద 82 శాతం వృద్ధి చెంది 420 బిలియన్ డాలర్లకు (రూ.35 లక్షల కోట్లకు) చేరుకుంది. హురూన్ రిచ్ లిస్ట్ ప్రకారం టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఐదేళ్లలో నాలుగోసారి ప్రపంచ కుబేరుల జాబితాలో అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. టెస్లా, స్పేస్‌ఎక్స్ అధిపతిగా ఉన్న 53 ఏళ్ల మస్క్ నికర విలువ 82% పెరిగి మొత్తం సంపద 420 బిలియన్ డాలర్లకు చేరుకుందని ఒక నివేదికలో పేర్కొంది. టెస్లా షేర్ ధర పెరగడం వల్లనే ఇది సాధ్యమైంది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత అమెరికా బిలియనీర్ల సంపద పెరగడంలో ఆశ్చర్యమేమీ లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్ హయాంలో మార్కెట్ పుంజుకోవడంతో మస్క్ సంపద భారీగా పెరిగింది. దీని ద్వారా చాలామంది అమెరికన్ టెక్నాలజీ దిగ్గజాలు లాభపడ్డారు. వీరిలో పీటర్ థీల్ వంటి సహచరులు కూడా ఉన్నారు. థీల్ ఆర్థిక హోల్డింగ్స్ 67% పెరిగి 14 బిలియన్ డాలర్లకు చేరగా, మస్క్ 400 బిలియన్ డాలర్లకు పైగా వ్యక్తిగత సంపదను కలిగి ఉన్న వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ట్రంప్ ఎన్నికల విజయంతో పెట్టుబడిదారుల నమ్మకం పెరగడంతో టెస్లా షేర్ విలువ పెరిగిందని హురూన్ నివేదిక పేర్కొంది. ఇటీవల ఎలాన్ మస్క్ సంపదలో హెచ్చుతగ్గులు చోటు చేసుకున్నాయి. 2025 జనవరి 15, తర్వాత అతని నికర విలువ దాదాపు 100 బిలియన్ డాలర్లు తగ్గింది. టెస్లా మార్కెట్ విలువ 700 బిలియన్ డాలర్లు తగ్గడంతో ఈ నష్టం వాటిల్లింది. చైనా ఎలక్ట్రిక్ వాహన తయారీదారుల నుంచి పెరుగుతున్న పోటీ, మస్క్ రాజకీయ ప్రకటనలపై వినియోగదారుల నుంచి వ్యతిరేకత రావడంతో పెట్టుబడిదారులు ఆందోళన చెందారు. అయినప్పటికీ, మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇటీవల కాలంలో ఇతర అమెరికన్ బిలియనీర్లు కూడా భారీగా సంపదను కూడగట్టుకున్నారు. ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్, అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్, ఎన్విడియా సీఈఓ జెన్సెన్ హువాంగ్ కూడా ఒక్కొక్కరు 80 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ సంపదను కూడగట్టుకున్నారు.



# వైసీపీ హయాంలో బడా స్కాం

-మొదటిపేజీ తరువాయి

సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ.. ఆరు నెలల్లో నాటుసారాను పూర్తిగా నిర్మూలించాలన్న ఉద్దేశంతో నవోదయం 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మే 1వ తేదీ నాటికి రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలను హరించారని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అవినీతిమయమైన ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేస్తున్నామని చెప్పారు. మద్యం కుంభకోణంలో పాత్రధారులు, సూత్రధారులను గుర్తించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏపీలో మద్యం కుంభకోణం అతి పెద్ద స్కాం అన్నారు. ఢిల్లీలో కన్నా ఏపీలోనే మద్యం స్కాం ఎక్కువ అని టీడీపీ ఎంపీ శ్రీ కృష్ణదేవరాయలు పార్లమెంటులో చెప్పారని మంత్రి కొల్లు రవీంద్ర గుర్తుచేశారు. జగనే కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని నడిపించారని విజయసాయి రెడ్డి చెప్పారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మద్యం తయారీ నుంచి అమ్మకం వరకు అన్నింటిలో అవినీతి జరిగిందని ఆరోపించారు. జగన్ తన ఆదాయం పెంచుకుని... రాష్ట్ర ఆదాయం తగ్గించారని



మండిపడ్డారు. నాసిరకం మద్యం ద్వారా ప్రజల ప్రాణాలతో ఆడుకున్నారని విమర్శించారు. అసలు మద్యం అమ్మకాలు, వచ్చిన ఆదాయంపై విచారణ జరుగుతుందని చెప్పారు. సిట్ వేసిన సాయంత్రమే ఫైళ్లను తగులపెట్టారన్నారు. అన్నీ విచారణ పూర్తి అయ్యాక తప్పకుండా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. బియ్యం కేసు ఇంకా మూయలేదు... తమపై అనవసరంగా మాట్లాడే వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# మైనింగ్ అక్రమాలపై 76 పేజీల నివేదిక

**కర్నూలు :** వైసీపీ హయంలో ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్‌లో భారీగా అక్రమాలు జరిగినట్టు విజిలెన్స్ శాఖ విచారణలో గుర్తించారు. దర్యాప్తు నివేదిక ప్రభుత్వానికి చేరింది. అక్రమాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవ డంతో పాటు చట్టపరమైన చర్యలకు ఉపక్రమించాలని విజిలెన్స్ సిఫార్సు చేసింది.వైసీపీ ప్రభుత్వ హయంలో ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ నివేదిక ప్రభుత్వానికి చేరింది. నాటి వీసీ ఎండీ వాసుదేవరెడ్డితో పాటు అక్రమాలకు బాధ్యులైన ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వానికి నష్టం కలిగించిన వారిపై న్యాయపరమైన చర్యలతో పాటు క్రమశిక్షణ చర్యలకు కమిషన్ సిఫార్సు చేసింది.ఏపీ డిజిటల్ కార్పోరేషన్‌లో లేని ఉద్యోగులకు జీతాల చెల్లింపు మొదలుకుని ప్రతి వ్యవహారంలో అక్రమాలు జరిగినట్టు విజిలెన్స్ గుర్తించింది. ఫలితంగా నాలుగేళ్లలో దాదాపు రూ.171 కోట్ల రుపాయల దుర్వినియోగం అయ్యాయని వాటిలో రూ.139 కోట్ల రుపాయలు ఇప్పటికే చెల్లింపులు జరిపినట్టు నివేదికలో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సీఐడీ, ఏసీబీతో దర్యాప్తు జరపాలని విజిలెన్స్ నివేదిక పేర్కొంది.ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌లో కోట్లాది రుపాయల దుర్వినియోగమైనట్టు తేలడంతో ఏపీ డిజిటల్ కార్పొరేషన్ వీసీ ఎండీగా వ్యవహరించిన చిన్న వాసుదేవరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా విజిలెన్స్ సిఫార్సు చేసింది.వీడియో కంటెంట్ తయారీ పేరుతో భారీగా డబ్బు దుర్వినియోగం చేశారని ఇందుకు బాధ్యులైన ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫార్సు చేసింది. డేటా మోటిఫ్ డిజిటల్ మీడియా, జిపిఆర్ పబ్లికేషన్స్, డెక్కన్ మీడియా, సాయి నందిని టెక్నో క్రియేషన్స్, షాలోక్ ఎంటర్‌టైన్‌మెంట్స్, అవిసా మీడియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ సాయి అడ్వర్‌టైజింగ్, ఆర్‌ఆర్ మీడియా అడ్వర్‌టైజింగ్, త్రీ అటమ్ లీవ్స్ సంస్థలు మోస పూరితంగా ప్రభుత్వానికి నష్టం వాటిల్లేలా చేశారని విజిలెన్స్ నివేదిక ఆరోపించింది.డెక్కన్ మీడియా, త్రీ అటమ్ లీవ్స్ స్టోరీ టెల్లింగ్ సంస్థలు జిఎస్టీ ఎగవేతలకు పాల్పడ్డారని, నగదు చెల్లింపుల్లో జరిగిన అక్రమాలను సరి చేయాలని విజిలెన్స్ నివేదికలో సిఫార్సు చేశారు. ఏపీడీసీ కార్యకలాపాలపై పూర్తి స్థాయిలో సీఐడీ, ఏసీబీ దర్యాప్తు జరపాలని విజిలెన్స్ నివేదిక అభిప్రాయపడింది.ఏపీడీసీలో జరిగిన అక్రమాలకు అప్పటి వీసీ ఎండీ చిన్న వాసుదేవరెడ్డి బాధ్యుడని విజిలెన్స్ నివేదిక పేర్కొంది. ఐ డ్రీమ్ వ్యవస్థాపకుడైన చిన వాసుదేవరెడ్డి ఐపాక్, ఐ డ్రీమ్



ఉద్యోగులను ఏపీడీసీలో ఉద్యోగులుగా చూపినట్టు విజిలెన్స్ నివేదిక పేర్కొంది. అనుభవం, అర్హతలు లేని వారిని ఉద్యోగులుగా నియమించడంలో వాసుదేవ రెడ్డి కీలకంగా వ్యవహరించారని విజిలెన్స్ ఆరోపించింది. లేని సంస్థలకు చెల్లింపులు జరపడం ద్వారా రూ. 37.20కోట్లను ఖర్చు చేసి ప్రభుత్వానికి నష్టం కలిగించారని పేర్కొంది. డేటా మోటిఫ్, జిపిఆర్ పబ్లికేషన్స్, డెక్కన్ మీడియా, సాయి నందిని క్రియేషన్స్, త్రీ ఆటమ్ లీవ్స్, అవిసా మీడియా, సాయి అడ్వర్టైజింగ్, షాలోక్ ఎంటర్‌టైన్‌మెంట?, ఆర్‌ఆర్ మీడియా సంస్థలకు లబ్ది చేకూర్చినట్టు పేర్కొన్నారు.ఏపీడీసీలో అక్రమాలను చూసి చూడనట్టు వదిలేసినందుకు, అర్హత లేని వారిని ఉద్యోగాల్లో నియమించినందుకు.. సెలక్షన్ కమిటీలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై లీగల్ యాక్షన్‌తో పాటు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశారు.వీరిలో ఐ అండ్ పీఆర్ కమిషనర్ విజయ్‌కుమార్ రెడ్డి, ఏపీఎస్ఎఫ్ఎల్ సభ్యుడు ఐఆర్ఏఎస్ అధికారి మధుసూదన్ రెడ్డి, కె.హేమచంద్రారెడ్డి, పి.ప్రతాప్, ఐ అండ్ పీఆర్ సీఈఓ.మధుసూదన, చీఫ్ డిజిటల్ డైరెక్టర్ బ్రహ్మానంద పాత్ర, ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ఉద్యోగి మోతీలాల్ నాయక్, బి.నాగేశ్వరరావు. రాధాకృష్ణ, రామసుబ్బయ్య, జి.వి రామకృష్ణా రావు, ఏవీసుబ్బారెడ్డి, భూమిరెడ్డి శ్రీ వర్ధన్ రెడ్డి, పాలేశ్వరరావు, గంగవరపు సుధీర్ కుమార్, దీపిక పొన్నకంటి, శశికృష్ణ పొన్నకంటి, తాడుక అరవింద్, చెన్ను మౌనిక, నాగ భూషన్ రెడ్డి, త్రీ అటామ్ లీవ్స్ సంస్థలపై న్యాయపరమైన చర్యలకు సిఫార్సు చేశారు.

**76 పేజీల నివేదిక?**

డిజిటల్ కార్పోరేషన్ పేరుతో రూ.171.9 కోట్లను ఖర్చు చేయగా వాటిలో రూ.139.28కోట్లను విడుదల చేశారు. ఏపీడీసీలో జరిగిన అక్రమాలపై 76 పేజీల నివేదికను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ప్రభుత్వానికి అందచేసింది. యాత్ర 2 సినిమాలో నటించిన మళయాళ నటుడు మమ్ముట్టికి కూడా రూ.50లక్షల రుపాయలు ఏపీడీసీ నుంచి చెల్లింపులు జరిపినట్టు విజిలెన్స్ నివేదికలో పేర్కొన్నారు. వీడియో కంటెంట్ తయారీ పేరుతో భారీగా నిధులను మళ్ళించారు. తాత్కాలిక ఉద్యోగులుగా చేరిన వారిలో కొందరికి అనూహ్య ప్రయోజనాలు చేకూర్చినట్టు నివేదిక పేర్కొంది. న్యాయమూర్తులను దూషించిన కేసులో సీబీఐ అరెస్ట్ చేసిన నిందితులకు కూడా ఏపీడీసీలో ఉద్యోగులుగా కొనసాగినట్టు విజిలెన్స్ గుర్తించింది.

# కాకాణికి బిగిస్తున్న ఉచ్చు

**నెల్లూరు :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వరుసగా కేసుల్లో ఇరుక్కుంటున్నారు.. నెల్లూరు జిల్లా వైసీపీలో అంతో ఇంతో యాక్టివ్‌గా ఉన్న కాకాణి చుట్టూ ఉచ్చు బిగుస్తుండటం పార్టీ శ్రేణుల్లో కలకలం రేపుతోంది.. తాజాగా క్వార్ట్జ్ ఖనిజం కొల్లగొట్టిన కేసులో మాజీ మంత్రిపై కేసు నమోదు చేశారు. మరోవైపు ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి సంతకాలను ఫోర్జరీ చేసిన కేసులో ప్రభుత్వం సిట్‌ను నియమించింది. ఎంపీ సంతకాల ఫోర్జరీ కేసులో సైతం కాకాణిని నిందితుడిగా చేర్చే సూచనలు కనిపిస్తున్నాయి. సర్వేపల్లి రిజర్వాయర్‌లో గ్రావెల్ కుంభకోణం వెనుక కూడా కాకాణి హస్తం ఉన్నట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈ పరిణామాలతో కాకాణికి కష్టకాలం తప్పదంటున్నారు.మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్టుకు రంగం సిద్ధమైనట్లు జరుగుతున్న ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది . ఇప్పటివరకు జిల్లాలో ఇద్దరూ మాజీ మంత్రులు కాకాణి, సోమిరెడ్డిల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం పోలీసుల రికార్డులకు ఎక్కింది. ఓ మైన్ ని కొల్లగొట్టి అక్రమంగా 250 కోట్ల రూపాయలకు పైగా దోచేసినట్లు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపణలు మేరకు మైనింగ్, పోలీసు అధికారులు రంగంలోకి దిగారు. ఇప్పటికే ఈ అభియోగంపై కేసులు కూడా నమోదు చేశారు. మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఈ కేసులో నాలుగో నిందితుడిగా చేర్చారు. ఈ నేపథ్యంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్టు త్వరలోనే ఉంటుందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.వైసీపీ ప్రభుత్వ హయాంలో సైదాపురం మండలం పరిధిలో ఉన్న మైన్లలో భారీగా తవ్వకాలు జరిగాయి. ఆ క్రమంలోనే పొదలకూరు మండలంలోని రుస్తుం మైన్స్‌లో అక్రమంగా క్వార్ట్జ్ ఖనిజం కొల్లగొట్టినట్లు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. అక్కడ కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపద రాష్ట్ర సరిహద్దులు దాటింది. ఇతర దేశాల్లో ఆ ఖనిజానికి డిమాండ్ బాగా ఉండటంతో ధర కూడా బాగానే పలికిందంట. దాంతో మైనింగ్ నిర్వహించిన వారు కోట్లకు పడగలెత్తారు.అదంతా అక్రమమని గతంలోనే మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రాష్ట్ర మైనింగ్ శాఖతో పాటు కేంద్ర మైనింగ్ శాఖలకు కూడా ఫిర్యాదు చేశారు. 250 కోట్ల విలువైన ఖనిజ సంపాదన దోచుకున్నారని ఆ ఫిర్యాదులో ఆరోపించారు. అప్పట్లో ప్రభుత్వం వైసీపీది ఉండడంతో కాకాని గోవర్ధన్ రెడ్డి పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వైసిపి ప్రభుత్వంలో ఇదే రుస్తుం మైన్స్ వద్ద సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి క్వార్ట్జ్ ఖనిజం అక్రమంగా తరలిపోతుందని మూడురోజులపాటు సత్యాగ్రహ దీక్ష కూడా చేశారు. మైనింగ్ లోడ్లతో రవాణాకు సిద్ధంగా ఉన్న 40 లారీలను టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. అప్పట్లో అది పెద్ద కలకలమే రేపింది.వైసీపీ ప్రభుత్వంలో న్యాయం జరగదని భావించిన సోమిరెడ్డి కేంద్ర మైనింగ్ శాఖకు ఫిర్యాదు చేశారు. కేంద్రం ఆదేశాలకు తోడు రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఈ కేసుకు ప్రాణం వచ్చింది. ఇటీవల ఇదే అంశాన్ని ఆయన అసెంబ్లీలో కూడా ప్రస్తావించారు. తనపై హిజ్రాలతో దాడి చేపించారని చెప్పుకొచ్చారు. ఆ క్రమంలో తాజాగా ఈ మైన్స్ నుంచి కోట్ల రూపాయలు కొల్లగొట్టి దోచుకున్నారంటూ మైన్స్ అధికారులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు.అప్పటి వరకు ఆ క్వారీ వైపు కన్నెత్తి కూడా చూడని మైనింగ్ శాఖ అధికారులు అక్కడికి వెళ్లి దోచుకుపోయిన క్వార్ట్జ్ విలువ రూ.250 కోట్లకు పైగా ఉంటుందని లెక్కలు కట్టారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో మొదట ముగ్గురిపై కేసు కట్టారు. కాకాణి ప్రధాన అనుచరులు ముగ్గురి పేర్లతో తొలుత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఈ ముగ్గురు పోలీసులు తమ వద్దకు రాకముందే హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. తాజాగా మరో ఏడుగురిని ఈ కేసులో చేర్చారు.ప్రస్తుతం ఈ అంశం నెల్లూరు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా వైసీపీ నేతలు అరెస్ట్ అవుతున్న నేపథ్యంలో కాకాణి అరెస్టు ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతోంది. కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడంతో కాకాణి ముందు వరుసలో ఉంటున్నారు. అందుకే కూటమి ప్రభుత్వం ఆయనపైన దృష్టి పెట్టిందంటున్నారు. మరోవైపు ఈ కేసు పై కాకాని గోవర్ధన్ రెడ్డి స్పందిస్తూ.. కేసుల నమోదు కొత్త విషయం ఏమి కాదని.. కేసులు పెట్టి బెదిరిస్తే భయపడే ప్రసక్తే లేదంటుండటం విశేషం.ఈ అంశంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని కాకాణి స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుత పరిణామాలను గమనిస్తే మాజీ మంత్రి కాకాణి చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లు స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. మరోవైపు ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి సంతకాలను ఫోర్జరీ చేసిన కేసులో ప్రభుత్వం సిట్‌ను నియమించింది. ఎంపీ సంతకాల ఫోర్జరీ కేసులో సైతం కాకాణిని నిందితుడిగా చేర్చే సూచనలు కనిపిస్తున్నాయి.

## బీసీ హాస్టల్ విద్యార్థి దుర్మరణం బాధాకరం

-మొదటిపేజీ తరువాయి

బి.కిశోర్ గుంటూరుకు చెందిన వట్టి చెరుకూరు బీసీ హాస్టల్ లో తొమ్మిదో తరగతి చదువుతున్నాడన్నారు. ప్రమాదవశాత్తు గురువారం ఉదయం చెరువులో పడి కిశోర్ దుర్మరణం పాలవ్వడం బాధాకరమన్నారు. దుర్ఘటన జరిగిన వెంటనే మృతుడి తల్లిదండ్రులకు సమాచారమందించామన్నారు. హాస్టల్ విద్యార్థుల కదలికలపై దృష్టి పెట్టకుండా నిర్లక్ష్యం వహించిన వార్డెన్ శారదా రాణిని సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. చేతికందికొచ్చిన కొడుకు మృతి చెందడం బాధాకరమని, మృతుడి తల్లిదండ్రుల కడుపుకోత వర్ణాతీతమని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థి తల్లిదండ్రులకు మంత్రి సవిత తన ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. దుర్ఘటనకు గల కారణాలపై విచారణకు ఆదేశించామన్నారు.

విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోండి...

హాస్టల్ విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని వార్డెన్లకు, ఇతర సిబ్బందికి మంత్రి సవిత స్పష్టంచేశారు. ప్రభుత్వంపైనా, అధికారులపైనా నమ్మకంతో తమ పిల్లలను హాస్టళ్లలో చేర్చుతున్నారన్నారు. తల్లిదండ్రులు కంటనీరు పెట్టకుండా, గర్వపడేలా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత హాస్టల్ సిబ్బందిపై ఉందన్నారు. వట్టిచెరుకూరు వంటి ఘటనలు చోటుచేసుకోడం క్షమించరాని నేరమన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కానివ్వొద్దని స్పష్టంచేశారు. హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆ ప్రకటనలో మంత్రి సవిత స్పష్టంచేశారు.

## 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి



-మొదటిపేజీ తరువాయి

వచ్చాక వైసీపీ ప్రభుత్వం పైసా కూడా విదల్చలేదని చంద్రబాబు ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా నిర్వాసితులతో బాబు ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు పై విధంగా వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టు ప్రాంతాన్ని చంద్రబాబు పరిశీలించారు. జూన్ 2 దాటితే రెండు రాష్ట్రాలు బిల్లును ఆమోదిం చాలి. ఆ ఏడు మండలాలను ఏపీకి ఇవ్వడం ప్రాజెక్టుకు దోహదమైంది. ప్రాజెక్టును పూర్తి చేయగలమనే ధీమాతో ముందుకెళ్లాం. పోలవరం ప్రాజెక్టును 73 శాతం పూర్తి చేశాం. పోలవరంపై 82 సార్లు వర్చువల్‌గా సమీక్షించాను. ప్రాజెక్టు ఆలస్యమవుతుందని పట్టిసీమ నిర్మాణం చేపట్టాం. ఎడమ ప్రధాన కాలువ పనులు కూడా వేగవంతం చేశాం. వైకాపా హయాంలో జరిగిన తప్పు.. చరిత్ర క్షమించరాని నేరం. జాతీయ ప్రాజెక్టు, ప్రజల ఆస్తిని నాశనం చేసే హక్కు ఎవరికీ లేదు. గతంలో డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్న సంగతి కూడా ఎవరికీ తెలియదు. కాఫర్‌డ్యామ్ సకాలంలో పని చేసి ఉంటే ఇంత నష్టం జరిగేది కాదు. ఊహించని నష్టం జరిగింది. ఐదేళ్లు ఏమీ చేయలేని పరిస్థితి. పీపీఏ అథారిటీ, కేంద్ర ప్రభుత్వం ముందే చెప్పినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఒకసారి

ఓట్లేసినందుకు రాష్ట్రానికి జీవనాడి లాంటి ప్రాజెక్టు దెబ్బతినే పరిస్థితి తీసుకొచ్చారు. పోలవరం విషయంలో నిపుణుల కమిటీ పరిశీలించింది. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ మళ్లీ నిర్మించాలని నిర్ణయించాం. రాజకీయ కక్షలతో రివర్స్ టెండర్ల పేరుతో ప్రాజెక్టుపై కక్ష తీర్చుకున్నారు. డయాఫ్రమ్‌వాల్‌జి నిర్మాణానికి రూ.990 కోట్లు ఖర్చవుతోంది. 2020లో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు 2027 డిసెంబర్‌కు పూర్తయ్యే పరిస్థితి ఏర్పడింది" అని చంద్రబాబు అన్నారు. ఈ ఉదయం పోలవరం ప్రాజెక్టు వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రికి మంత్రులు, జిల్లా నేతలు, అధికారులు ఘన స్వాగతం పలికారు.

## ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటా

-మొదటిపేజీ తరువాయి



కాపాడుతూ.. ముస్లిం మైనార్టీలను అన్ని విధాలాపైకి తీసుకొస్తామని తెలిపారు. ముస్లిం మైనార్టీలతో తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచీ అనుబంధం ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకొన్నారు. సమైఖ్య ఆంధ్రలోనైనా.. నవ్యాంధ్రలోనైనా ముస్లింలకు న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. ఉర్ధూని రెండో భాషగా గుర్తించటంతో పాటు వక్ఫ్ బోర్డు ఆస్తుల్ని కాపాడుతూ వచ్చామని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. అలాగే హైదరాబాద్, కర్నూల్‌లో ఉర్ధూ విశ్వవిద్యాలయాలు తీసుకొచ్చామన్నారు. ఇక హైదరాబాద్, కర్నూల్, విజయవాడల్లో హజ్ హౌస్ నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. రంజాన్ పండగ సందర్భంగా తోఫా ఇవ్వటంతో పాటు ఇమామ్‌లు, మౌజమ్‌లను ఆదుకుంది తెలుగుదేశం పార్టీనేనని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో గతంలో కంటే ఈ సారి రూ. 1,300 కోట్లు అదనంగా మైనార్టీలకు కేటాయించామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రతీ పేదవాడినిపైకి తీసుకొచ్చే కార్యక్రమమే పీ4 అని ఆయన అభివర్ణించారు.

రంజాన్ మాసంలో ఈ రోజు మీ అందరికి కలవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా అందరికి సీఎం చంద్రబాబు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గత 40 ఏళ్లుగా తాను సైతం రంజాన్ మాసంలో భాగస్వామ్యం అవుతున్నానన్నారు. క్రమ శిక్షణ, దాతృత్వంతోపాటు ధార్మికచింతన కూడికే రంజాన్ మాసమని ఆయన పేర్కొన్నారు.

ఉదయం నుంచి ఖురాన్ చదవడం.. ఇతరలుకు సహాయం చేయడం వంటి మంచి పనులు చేస్తున్నారంటూ ముస్లిం సోదరులపై ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రశంసల జల్లు కురిపించారు. పాజిటీవ్ ఆలోచనలతో.. అందరూ బాగుండాలని పని చేస్తున్నారని తెలిపారు. ఖురాన్ నేర్పించిన మంచి గుణం.. డబ్బులున్నవాళ్లు పేదలకు సాయం చేయడమన్నారు. ఈ ఇఫ్తార్ విందులో మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎండీ ఫరూక్ పాల్గొన్నారు. అంతకుముందు ముస్లిం సోదరులతో కలిసి సీఎం చంద్రబాబు నమాజ్ చేశారు.

## పిఠాపురం అభివృద్ధిలో మరో ముందడుగు

-మొదటిపేజీ తరువాయి

పురోగతిని పరిశీలించాలని అన్నారు. మౌలిక వసతుల కల్పన విషయంలో చురుగ్గా వ్యవహారించాలని ఆదేశించారు. నియోజకవర్గం అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరుస్తున్నామని స్పష్టం చేశారు. వాటిని సద్వినియోగం చేసి ప్రజలకు మేలు చేసే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. శాంతిభద్రతల అంశంపై సంబంధిత విభాగం ఉన్నతాధికారులు, రాష్ట్ర డీజీపీ దృష్టికి తీసుకువెళ్తామని పవన్ కల్యాణ్ తెలిపారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# గుడిబండ పంచాయతీలో పశువులు సంత బహిరంగ వేలం





**గుడిబండ -స్వర్ణ సాగరం మార్చి 27**

గుడిబండ పంచాయతీ కార్యాలయంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ జి బి కరుణాకర్ గౌడ్ అధ్యక్షతన, ఈ వో అర్ డి నాగరాజు నాయక్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో జి గంగాధర్ పాల్గొన్నారు. అనంతరం గురువారం మధ్యాహ్నం 3గంటలకు వేలంపాట స్థానిక ప్రజలు సమక్షంలో నిర్వహించగా స్థానికులు పోటాపోటీగా పాల్గొని వారపు సంత వేలం 672000 రూపాయలు అధిక పాట పాడి మల్లేష్ స్వాధీనం చేసుకున్నారు. దినసరి బస్టాండ్ 25000 రూపాయలు నటరాజ్ స్వాధీనం చేసుకున్నాడు.వారపు సంత 281000 రూపాయలు పురుషోత్తం అధిక వేలం పాట పాడి స్వాధీనం చేసుకున్నాడు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, సర్పంచ్ కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ ఈ ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలకు చేపడతామన్నారు. వివిధ వ్యాపార వర్గాల వ్యాపారస్తులు వేలం పాటలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి , ఈ ఓ ఆర్ డి నాగరాజు నాయక్, స్థానిక సర్పంచ్ జీబీ కరుణాకర్ గౌడ్,ఎంపీడీవో గంగాధర్ డిప్యూటీ తాసిల్దార్ పి కళ్యాణ్ చక్రవర్తి, గుడిబండ ఎస్సై రాజు కుళ్లాయప్ప, మరియు పోలీస్ సిబ్బంది పంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మరణంపై విచారణ జరిపించాలి!





## భాద్యులపై కఠినచర్యలు తీసుకోవాలి!!

### క్రైస్తవ సంఘాలు, నాయుకులు డిమాండ్ తో కూడిన శాంతి ర్యాలీ,

**స్వర్ణ సాగరం కె వి బి పురం:**

రాష్ట్రంలో అంతర్జాతీయ క్రైస్తవ వర్తమానికులు,నిశపక్షపాతీ ధైర్యశాలి డిబేటర్, ట్యూబర్ పాస్టర్ ప్రవీణ్ మృతి పై పూర్తి న్యాయవిచారణ జరిపించి భాద్యులుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ దినం తిరుపతి జిల్లా కేవీబీపురం మండలం యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయంత్రం 6-00 గం లకు దైవసేవకులు మరికొంతమంది క్రైస్తవ ప్రతినిధులు సంఘ సభ్యులు బారీ గా పాల్గొని డిమాండ్స్ తో కూడిన శాంతి ర్యాలీ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లో వినతి పత్రం సమర్పించారు, పాస్టర్ పగడాల ప్రవీణ్ హైద్రాబాద్ నుండి రాజమండ్రికి ప్రయానిస్తున్న సమయంలో తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం దివాన్ చెరువు పెట్రోల్ బంక్ దగ్గర చనిపోయివుండడం చూస్తే చాలా ఆశ్చర్యంగా ను అనుమాన స్పదంగాను పాస్టర్ ప్రవీణ్ యొక్క బాడీ పడివుండడం , అక్కడపరిస్థితిని చూస్తే పాస్టర్ ప్రవీణ్ గారిని ఎవరో చంపి పడవేసినట్లుగా ఉందనే విషయం అందరికి తెలిసిందే ఇదేవిషయాన్ని రాష్ట్రంలో వున్న వందలాదిమంది దైవసేవకులు, వేలాది మంది క్రైస్తవులు నిన్న హాస్పెటల్ దగ్గరవిస్తారమైన జనం చేరి జరిగిన సంఘటను గూర్చి నిజానిజాలు తేల్చలని మర్డర్ చేసినవారిని శిక్షించాలని డిమాండ్స్ చేస్తున్న గంటకోక మాట మాట్లాడే ఈ రాజకీయాపార్టీలు నాయకులు ఏవిధమైన చర్యలు తీసుకొనకనే వున్నారంటే ఈ ప్రభుత్వాలకు మైనారిటీలంటే ఎంత చిత్తశుద్ధి ఉందొ అర్ధమౌతుందని అని అన్నారు, రాష్ట్రంలో అయాప్రాంతాలలో క్రైస్తవులు జరిగిన సంఘటనను గూర్చి ధర్నాలు, నిరసనుల ద్వారా తమ డిమాండ్ అయిన సమగ్ర దర్యాప్తు జరిపించి పాస్టర్ ప్రవీణ్ పై దాడి చేసి చంపిన మతోన్మాద మూర?పు దుర్మారుగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఒక ప్రకటనలో కోరారు, కార్యక్రమంలోపాస్టర్ యన్ డేవిడ్ గారు, పాస్టర్ రవిపాల్ , పాస్టర్ బాబు ,,,మొదలగు వారు పాల్గొన్నారు,

# యువతి మిస్సింగ్ పై తక్షణమే స్పందించిన





## సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం

**వరదయ్యపాలెం స్వర్ణ సాగరం మార్చి 27**

వరదయ్యపాలెం మండలంలోని పాండూరు గ్రామపంచాయతీకి చెందిన మహారాల స్నేహ (26) 25వ తేదీ సూళ్లూరుపేట కు ఆసుపత్రికి వెళ్లిన యువతి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు కంగారు తో సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేస్ నమోదయింది. దీనిపై స్పందించిన స్థానిక సత్యవేడు నియోజకవర్గ శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం తిరుపతి జిల్లా ఎస్పీ కలిసి తక్షణమే కేసు విచారణను చేపట్టాల్సిందిగా కోరారు. దీనిపై స్పందించిన జిల్లా ఎస్పీ.తల్లిదండ్రులు ఎలాంటి కంగారు పడాల్సిన అవసరం లేదని కేసును సత్వరమే పరిష్కరించేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారని ఎస్పీ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు .

# వడదెబ్బ అవగాహన కార్యక్రమం

**స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి మార్చ్ 27:-**





చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం డాక్టర్ అరుకుమార్ ఆదేశాల మేరకు తీర్థం పీహెచ్ సి పరిధిలో ఉన్న ఎంపిపి స్కూల్ నందు కాంతమ్మ మాట్లాడు తూవడదెబ్బ గురించి వివరించడం జరిగింది. ఈ వేసవికాలములొ ఎక్కువ ఎండలో తిరగరాధని అత్యవసరపరిస్తుతు లలో వెళ్ళినచో త లపై టోపీ,గొడుగుకాని లేదా తువ్వాలు వేసుకొని వెళ్లాలని, ద్రవాహారం అనగా నీళ్ళు మజ్జిగ , ఓ ఆర్ ఎస్ ,కొబ్బరి నీళ్ళు తీసుకోవాలని చెప్పదంజరిగింది. అలాగే వదులుగా ఉన్న కాటన్ దుస్తులు ధరించాలని మసాలాలు ఉన్న ఆహారం తక్కువ తీసుకోవాలని, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని వ్యక్తిగత శుభ్రత,పరిసరాల పరిశుభ్రత పాటించాలి అని యోగ ఆసనాలు,ధ్యానం లాంటివి చేయాలని వివరించడం జరిగింది. ఈ కా ర్యక్రమములో హెచ్ఎం మార్క్ ఉపాద్యాయ లు ఆషా పాల్గొనడం జరిగింది

# రికార్డుల బూజు దులుపుతున్న రెవెన్యూ సిబ్బంది.



**సత్యవేడు స్వర్ణ సాగరం మార్చి 27**

సత్యవేడు రెవిన్యూకు సంబంధించిన పలు రికార్డుల బూజు దులిపే పనిలో సిబ్బంది తలమునకలయ్యారు.రికార్డు గదిలోని భూసంబంధిత రికార్డులన్నీ వానకు తడిసి,ఎండకు ఎండి పాడవుతున్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు ఇప్పటికి మేల్కొన్నారు.ఈ క్రమంలో సులూరుపేట ఆర్డీవో సిబ్బంది రంగ ప్రవేశం చేశారు.గురువారం సత్యవేడు తహసిల్దార్ కార్యాలయం చేరుకుని రికార్డు గదిని తెరిచి రికార్డులన్నీ ఒక్కొక్కటిగా కార్యాలయం లోపలికి తెచ్చి గ్రామాల వారీగా రికార్డులను వేరు చేస్తున్నారు.28 పంచాయతీలకు సంబంధించి పాత అడంగల్సు రికార్డులను గుర్తించి ఒక క్రమ పద్ధతిలో రికార్డు గదిలో ఏర్పాటు చేయనున్నట్టు రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు.తద్వారా భవిష్యత్తులో రెవెన్యూకు సంబంధించి ఏ రికార్డు కావాలన్న సులువుగా గుర్తించడానికి వీలు పడుతుంది.రికార్డులు వేరు చేయడం,తనిఖీకి సంబంధించి వీడియో చిత్రీకరణ కూడా కొనసాగుతోంది.

# విక్రమ్ కుటుంబ సభ్యులచే క్రీడా సామాగ్రి పంపిణీ



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చి 27**

బంగారుపాళ్యం మండల పరిధిలోని టేకుమంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం నలగాంపల్లి గ్రామానికి చెందిన విక్రమ్ కుటుంబ సభ్యులు సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు టిడిపి నాయకులు జనార్దన్ గౌడ్,బెజవాడ చందు, బెజవాడ నవీన్, టేకుమంద టిడిపి యువనాయకుడు మణి,తెలుగుయువత అధ్యక్షులు రమేష్, హరి,క్రీడా సామాగ్రి పంపిని చేసారు ఈ సందర్బంగా బంగారుపాళ్యం టిడిపి కార్యదర్శి జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ మారుమూల వున్న హై స్కూల్ నందు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో క్రీడలలో రాణించడం సంతోష కరమణి రాష్ట్ర స్థాయిలో క్రీడలలో రానిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు తప్పకండా వస్తాయని అన్నారు పాఠశాల ఉపాధ్యాయులు షంషీర్ మాట్లాడుతూ క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన విక్రమ్ కుటుంబ సభ్యులకు అభినందనలు క్రీడాకారులకు క్రీడా సామాగ్రి పంపిణికి సహకరించిన టేకుమంద ఎగ్గిడి భాస్కర్,టిడిపి బిసి యువ నాయకుడు మణి ని అభినందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవయణి,సుబ్బయ్య, మల్లప్ప,గురునాదం,హేమగిరి, చిరంజీవి పాల్గొన్నారు

# శ్రీ మణికంఠేశ్వర స్వామి ఆలయంలో ప్రదోషకాల పూజలు

**కాణిపాకం మార్చ్ 27 స్వర్ణ సాగరం**



కాణిపాకం శ్రీ మణికంఠేశ్వర స్వామి ఆలయంలో ప్రదోషకాల పూజ లు. కాణిపాకం శ్రీవరసిద్ధి స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయము నందు ఈరోజు సాయంత్రం ప్రదోషకాల పూజ సందర్భంగా వైభవంగా స్వామివారి మూలవిరాట్ మరియు నందికి ప్రత్యేక అభిషేకం, మరియు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , సూపర్డెంట్ కోదండపాణి, వాసు, అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉభయదారులు, తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణ కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థిక ప్రగతి సాధించవచ్చు




**డోర్నకల్ సిఐ బి.రాజేష్**

**స్వర్ణసాగరం డోర్నకల్ మార్చి 27**

డోర్నకల్ లో కల్వరి పీస్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గురువారం ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ సహకారంతో 45 రోజులు ఉచిత మగ్గం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిఐ రాజేష్ మాట్లాడుతూ ప్రస్తుతం ఈ యొక్క శిక్షణ కార్యక్రమాల వలన మహిళలు ఉపాధి పొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఇండియాలో అత్యధికంగా డిమాండ్ ఉన్న కోర్స్ అని కాబట్టి ఈ శిక్షణ పొందిన మహిళలు దీనిని వ్యాపారంగా మలుచుకొని కుటుంబా ఆర్థిక ప్రగతి తో పాటు బాలల సంక్షేమం కొరకు కృషి చేయాలని అప్పుడు మాత్రమే మహిళా సాధికారత సాధించవచ్చు అని తెలిపారు.ఈ సందర్భంగా మహిళల మరియు పిల్లల భద్రత విషయంలో పోలీస్ అహర్నిశలు కృషి చేస్తుందని ఎవరైనా ఇబ్బందుల గురైనట్లయితే 100 లేదా మన డోర్నకల్ లో బాల్య వివాహాలు గాని బాలల అక్రమ రవాణా గాని జరుగుతే 1098 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం నందు కల్వరి ఇంటర్నేషనల్ పీస్ మినిస్ట్రీస్ అధ్యక్షులు డాక్టర్ డేవిడ్ , శైలజ, సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ యం అజయ్ కుమార్ తదితరులతోపాటు శిక్షణ పొందిన మహిళలు సుమారు 40 మంది పాల్గొన్నారు .ఈ సందర్భంగా మగ్గం శిక్షణ పొందిన మహిళలకు సీఐ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పంపిణీ చేయడం జరిగింది.

# ఈద్ నమాజ్ కోసం ముస్తాబవుతున్న ఈద్గాహ్



**రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 27**

ఇస్లాం మత పెద్ద పండుగ రంజాన్ పర్వదినాన కలిసికట్టుగా నిర్వహించే నమాజ్ కోసం ఈద్గాహ్ ప్రాంతాన్ని శుభ్ర పరచడానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశానుసరిస్తూ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా తన తోటి కార్యకర్తలతో కలిసి స్వయంగా పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ పండుగ నాటి నమాజ్ ఆచరించుటకు అనుకూలంగా ఈద్గాహ్ ప్రదేశం ముస్తాబు చేయటం కర్తవ్యంగా భావించి నిర్వహించటం సంతృప్తి పరంగా ఉందని మహబూబ్ బాషా తెలిపారు. ఈద్గాహ్ కి నమాజు కోసం విచ్చేసే భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో నవాబ్ మరియు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# కన్వీనర్ గాఎంపీపీ యవరాజు ఎంపిక



వి.కోట స్వర్ణ సాగరం మార్చి 27:-

చిత్తూరు జిల్లా వి.కోట మండలము వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు,మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ,పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటగౌడ గార్ల ఆశీస్సులతో వి. కోట మండలానికి వైయస్సార్ పార్టీ కన్వీనర్ గా ప్రస్తుతం ఎంపీపీగా కొనసాగుతున్న కె .యువరాజ్ ఎంపిక కాగా నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఆయనను కలిసి సర్పంచ్లు, ఎంపీటీసీలు,పంచాయతీ కన్వినర్లు మరియు వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కన్వీనర్ యువరాజ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి కన్వీనర్ గా బాధ్యతలు ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీలను కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యుల అభివృద్ధికి పని చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రజల చెంతకు చేరేందుకు అవసరమైన పోరాటాలు చేస్తామన్నారు. నాకీ ఈ పదవి బాధ్యతలు రావడానికి కృషి చేసిన మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి,మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడకి మరియు నన్ను ఎంతగానో అందరించే వైస్సార్సీపీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తవనంపల్లె మండల అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకున్న వైఎస్ఆర్సిపి పార్టీ



స్వర్ణసాగరం తవణంపల్లె మార్చ్-27

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం లోని తవణంపల్లి మండల అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రతాప్ సుందర్ రాయల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ సునీల్ కుమార్ పాల్గొని మండల అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకున్న ప్రతాప్ సుందర్ రాయల్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. ఈరోజు ఉదయం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి మండలములో గెలిచిన 14 మంది ఎంపీటీసీలు ఐక్యంగా మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి ఏక తీర్మానంతో మండల అధ్యక్షులుని గెలిపించుకోవడం జరిగింది. పై కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ హరి రెడ్డి మండల నాయకులు హరికృష్ణ రెడ్డి, పెదబాబు ఏ రాజశేఖర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, రవి రెడ్డి, రమణారెడ్డి, రంజిత్ రెడ్డి, మధు రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, బాబ్జి, మధు కుమార్, ధనంజయ రెడ్డి, మణిరాజ్, సుధాకర్, పరదేశి, మురుగన్, చిట్టిబాబు, చిన్నయ్య, అనంత కుమార్, జగన్నాథం, షణ్ముగం, శబ రిష్, ప్రసాద్, ఇన్బానాధన్, రాజా, తిమ్మాజి పల్లె విజయ రెడ్డి, రఘుపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐరాల మండల కన్వీనర్ గా మరోసారి చంద్రశేఖర్ రెడ్డి నియామకం



ఐరాల ,మార్చ్ 27 స్వర్ణ సాగరం

ఐరాల మండల కన్వీనర్ గా మరోసారి ఎన్నికైన చంద్రశేఖర్ రెడ్డి. మండల కన్వీనర్ గా నియమితులైన చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి పార్టీని స్థాపించిన నాటి నుంచి నేటి వరకు సొంత జీవితంలో ఎన్నో కష్టాలు ఎదురైనప్పటికీ పార్టీ కోసం అహర్నిశలు, కష్టపడుతూ, అందరినీ కలుపుకొని వెళుతూ, ఐరాల మండల వైఎస్సార్సీపి పార్టీ కి ఎనలేని కృషిచేసిన బుజ్జి రెడ్డి కి మరోసారి ఆయన పార్టీకి కష్టపడిన పనులను గుర్తించి మండల కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించిన సందర్భంగా ఐరాల మండలం లో వైఎస్ఆర్సిపి పార్టీని మరింత బలోపేతం చేసి పార్టీకి కృషి చేస్తానని తెలిపారు.

# గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించిన బొబ్బేపల్లి

ముత్తుకూరు స్వర్ణసాగరం మార్చి 27



సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలంలో గిరిజన కాలనీ నందు కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు తండ్రికి తగ్గ తనయుడు సేవాభావములో బాబాయితో సరితూగే వ్యక్తి ఆటు సినీ రంగం మరియు సేవారంగంలో నూ పెద్దలను గౌరవించడం లో ఆయన ఒక శిఖరం రామ్ చరణ్ గ్లోబల్ స్టార్ గా సినీ రంగంలో తనదైన శైలిలో అనేక పాత్రలను పోషిస్తూ గొప్ప పేరు ప్రతిష్టను సంపాదించుకోవడంతో పాటు ఇంకా ఉన్నత స్థాయికి వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆ భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నుంచి మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు

ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండలం సీనియర్ నాయకుల రహీం, బోలా అశోక్, దగోలు సుమన్, మస్తాన్,దినేష్, శ్రీకాంత్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతిపల్లెలో లెగదూడదల ప్రదర్శన కార్యక్రమం

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చి 27





పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండల పరిధిలోని సంక్రాంతిపల్లె పంచాయతీ మిట్టపల్లె గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సౌజన్యంతో లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ లేగదూడల ప్రదర్శన కార్యక్రమానికి పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్,చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ముఖ్య అతిధులుగా హాజరైన వీరు సాంప్రదాయం ప్రకారం గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్తమ సంకరజాతి లేగదూడలు, హెచ్ఎఫ్ (హోలిస్టీన్ ఫ్రీజియన్) లేగదూడల ప్రదర్శనను వీరు వీక్షించారు. సంకరజాతి, హెచ్ఎఫ్ లేగదూడల కేటగిరీల్లో ఆరోగ్య పరమైన ఉత్తమ ప్రమాణాల ఆధారంగా నిపుణులు లేగదూడలను ఎంపిక చేశారు. ఉత్తమ లేగదూడలను కలిగిన పాడిరైతులకు పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్,పులివర్తి నాని మరియు బంగారుపాళ్యం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్.పి.జయప్రకాష్ నాయుడు ల ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ప్రసంగిస్తూ పాడి పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తుందన్నారు.పాడి రైతులు శాస్త్రీయ పద్ధతులు అనుసరించి గో సంరక్షణ చేస్తే, పాల ఉత్పత్తి మెరుగుపడటమే కాకుండా మంచి లాభదాయకత సాధించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రభుత్వం పాడి రైతులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందన్నారు. రైతులు పురాతన విధానాలనే కాకుండా శాస్త్రీయ పద్ధతులకు ఉపయోగించి పశు పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. ప్రతి రైతు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలపై అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్, మండల క్లస్టర్ ఇంఛార్జ్ ధరణీ నాయుడు, సంక్రాంతిపల్లె సర్పంచ్ రమేష్,టిడిపి యువనాయకుడు సంక్రాంతిపల్లి హరి,యుగంధర్, సూరినాయుడు, జనసేన దుర్గాప్రసాద్,పశుసంవర్ధక శాఖ అధికారులు ,రైతు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు


# టిడిపి సభ్యత్వం కార్డులు పంపిణీ



అమరాపురం స్వర్ణ సాగరం మార్చి 27

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం మండల టిడిపి అధ్యక్షులు ఎన్. గణేష్ , ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, మాజీ జడ్పీటీసీ నరసింహమూర్తి, మారుతి ప్రసాద్, పార్లమెంట్ తెలుగు ఉపాధ్యక్షుడు రఘు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చన్నప్ప, నాగరాజు, గురుసిద్దప్ప, క్లస్టర్ ఇంచార్జ్ రవి, మాజీ ఎంపీపీ రామరెడ్డి, చంద్రశేఖర్ గౌడ, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మైనార్టీ నాయకుడు దాదా పీర్, యూనిట్ ఇంచార్జ్ డీలర్లు మండలంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈరోజు సభ్యత్వం టిడిపి కార్డులు విజయవంతంగా పంపిణీ చేయడం జరిగింది.

# ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం లో పాల్గొన్న వైద్యులు




ఐరాల ,మార్చ్ 27 స్వర్ణ సాగరం

ఐరాల మండలం ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం 2025 మాస ఉత్సవాల సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఐరాలలో వైద్యాధికారులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ , డాక్టర్ పూర్ణలత ఆధ్వర్యంలో కొత్తకోట సామాజిక ఆరోగ్య కేంద్రం దంత వైద్య నిపుణులు డాక్టర్ వెంకట్రావు ర్యాలీ నిర్వహించడం జరిగినది. గురువారం దంత వైద్యులు మాట్లాడుతూ నోటి పరిశుభ్రత దంతాల పరిశుభ్రత ద్వారానే వ్యక్తికి మానసిక ప్రశాంతత లభిస్తుంది అనే ప్రభుత్వ సందేశాన్ని ప్రజలందరూ గమనించి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు నోరు మరియు దంతాల పరిశుభ్రతను కూడా పాటించాలని ప్రతిరోజు రెండుసార్లు దంత దావనం చేయాలని సూచించారు నోటికి సంబంధించి , దంతాలకు సంబంధించి గాని ఎటువంటి చిన్న సమస్య ఉన్న సమీపంలోని కొత్తకోట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి దంత వైద్యుల ద్వారా వైద్య సహాయాన్ని ఉచితంగా పొందాలని ప్రజలకు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు పేషెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా కటికల వెంకటరత్నం

### పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా గుర్తింపు ఉంటుంది అనడానికి ఇది నిదర్శనం - కటికల వెంకటరత్నం

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 27

వైసిపి పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీగా కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండలానికి చెందిన యువ నాయకులు కటికల వెంకటరత్నం నియమింపబడ్డారు.ఈ సందర్భంగా గుడిపాటిపల్లి యూత్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వైసీపీ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, జయరాం రెడ్డి, కాకర్ల వెంకటేశ్వర్లు, పాప బత్తిని నాగేశ్వరరావు లు మాట్లాడుతూ గుడిపాటిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి నేడు రాష్ట్రస్థాయి పదవి రావడం ఆనందదాయకమని ఈ పదవిని ఇచ్చిన రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి నియోజకవర్గ నాయకులు అందరికీ గ్రామం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అలానే ఎన్నికైన యువ నాయకులు కటికల వెంకటరత్నానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని వారు అన్నారు వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ కటికల వెంకటరత్నం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు అలానే కనిగిరి నియోజకవర్గ బాధ్యులు దద్దాల నారాయణ యాదవ్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో వెలిగండ్ల మండలం మాజీ సింగల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పాప బత్తిని నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి సైకం వెంకటేశ్వర, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి, జయరాం రెడ్డి, వెలిగండ్ల మండలం సేవధల్ అధ్యక్షులు చెన్న కిష్టయ్య, కాకర్ల మోషే,గోన యేసయ్య రమేష్ పరిసపోగు దేవదానం గోన షడ్రక్ తదితరులు పాల్గొన్నారు

# రామ్ చరణ్ సమున్నత స్థాయిలో నిలవాలి



కాణిపాకం, మార్చ్ 27 స్వర్ణ సాగరం

కాణిపాకం వెండి తెరపై కథానాయకుడిగా తనదైన శైలిని ఆవిష్కరిస్తున్న రామ్ చరణ్ జన్మదిన వేడుకలు. రామ్ చరణ్ కు మరిన్ని విజయాలు, ఆనందోత్సాహాలు ఇవ్వాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. తొలి చిత్రం నుంచీ ప్రతి అడుగులో ప్రేక్షకులను మెప్పిస్తూనే ఎప్పటికప్పుడు నవ్యరీతిలో పాత్రలను ఎంచుకొంటున్నారు. మరో వైపు రామ్ చరణ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆయనలోని సామాజిక బాధ్యతను తెలియచేస్తున్నాయి. నటనలో విభిన్న శైలి చూపడం, పెద్దలపట్ల గౌరవ భావన, ఆధ్యాత్మిక చింతన, సమాజం పట్ల బాధ్యత రామ్ చరణ్ ఎదుగుదలకు కచ్చితంగా దోహదం చేస్తాయి. సమున్నత స్థాయిలో నిలవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను ఉమ్మడి చిత్తూరు జిల్లా మెగా కుటుంబ సభ్యులు అధ్యక్షులు పూల ప్రభాకర్ మరియు సర్పంచ్ లోకేష్ రాయల్ మరియు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి మట్టపల్లి మునిరాజులు ఈ కార్యక్రమంలో మెగా కుటుంబ సభ్యులు నవీన్, ప్రవీణ్, ధనరాజ్ ,జనార్ధన్, సూర్య అభిమానులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన







## రిజర్వ్ బ్యాంక్ మరియు అవార్డు సంస్థ నేతృత్వం

ఉలవపాడు స్వర్ణ సాగరం మార్చి 27

రిజర్వుబ్యాంక్ మరియు అవార్డు స్వచ్ఛంద సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం గురువారం ఉలవపాడు లో డిఈఏఎఫ్ ఆర్థిక సహాయంతో బ్యాంకు సేవలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అంకమ్మ ఏపీ జి బి మేనేజర్ నిర్మల కెనరా బ్యాంక్ కౌన్సిలర్ రవిశంకర్ ఏ పి జి బి రిటైర్డ్ మేనేజర్ సూర్య ప్రకాష్ అవార్డు సంస్థ సెక్రటరీ రమణయ్య డి ఆర్ డి ఏ కంప్యూటర్ ఆపరేటర్ మాధవి పాల్గొన్నారు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ మోసగాళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఆన్లైన్ గేమ్స్ ఆన్లైన్ లోన్ యాప్ల జోలికి వెళ్లొద్దని మహిళలు చిట్టి పాటలు ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల దగ్గర డబ్బులు దాచవద్దని ఇంత మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న రిజర్వ్ బ్యాంకు మరియు అవార్డు సంస్థకు ధన్యవాదాలు తెలియజేశారు. రవిశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బులలో కొంత అవసరాలకు వాడుకొని కొంత పొదుపు చేయాలని డబ్బు విలువ తెలుసుకోవాలని తెలియజేశారు బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ తీసుకున్న రుణాలను సక్రమంగా ఉపయోగించుకుని తిరిగి చెల్లించి పరపతి పెంచుకోవాలని చెప్పారు. అవార్డు సెక్రటరీ రమణ య్య గారు మాట్లాడుతూ అందరూ సామాజిక భద్రత పథకాలలో చేరాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నగదు రహిత లావాదేవీల గురించి కళాకారులు ప్రదర్శించిన నాటిక అందరిని ఆకట్టుకుంది అవార్డు సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ పి పి టి ద్వారా పొదుపు, డిపాజిట్లు గురించి తెలియజేయడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో పొదుపు గ్రూపు మహిళలు రైతులు విద్యార్థులు అవార్డు సిబ్బంది పాల్గొన్నారు

# సిపిఎం ప్రజా చైతన్య యాత్ర సమస్యలను పరిష్కరించండి

## రేణిగుంట మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా



**రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 27**

రేణిగుంట మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం ఉదయం 11 గంటలకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో టెంటు వేసుకొని పేదలతో ధర్నా చేపట్టి తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రజా చైతన్య యాత్ర పర్యటన లో స్థానిక పేదల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో మే జూన్ నెలలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని సిపిఎం నాయకులు తాసిల్దార్ ను హెచ్చరించారు. సీపీఎం కోరే న్యాయమైన పరిష్కరించవలసిన డిమాండ్లు

1) వివేకానందకాలనీ- వినాయకనగర్- సిబిఐడి కాలనీ పేదలు కలిసి రేణిగుంట పంచాయతీ వివేకానంద కాలనీ లో ప్రభుత్వ భూమి నందు గుడిసెలు వేసి ఆ తర్వాత సిమెంట్ రాళ్లతో లక్షల రూపాయలు అప్పు చేసి ఇండ్లు నిర్మించుకొని ఇంటి పట్టాలు- కరెంట్ మీటర్- ఇంటి పన్ను కలిగిన పేదల ఇండ్లను 130 మందివి ఈ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ అధికారులు కలసి కూల్చివేశారు. నష్టపోయిన పేదలందరికీ ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలం కేటాయించాలి.

2) కరకంబాడి పంచాయతీ తారకరామానగర్ సుందరయ్య కాలనీ 2013 సంవత్సరం ఏర్పడిన కాలనీ పేదల ఇళ్లకు ఇంటి పట్టాలు- ఇంటి పన్నులు- కరెంటు మీటర్లు మంజూరు చేయ మనవి.

3) కరకంబాడి పంచాయతీ చెందిన చెంగారెడ్డిపల్లి ఏకలవ్య ఎరుకల కాలనీ లో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇండ్లు నిర్మించుకొని కొంతమంది పంచాయతీ నుండి ఎన్ఓసీలు పొంది ఇంటి పట్టాలు కలిగిన ఇండ్లు 90 మంది ఎస్సీ, ఎస్టీ కులానికి చెందినవి రెవెన్యూ అధికారులు కూల్చేశారు నష్టపోయిన పేదలకు ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలం కేటాయించాలని కోరుతున్నాం.

4) కృష్ణాపురం పంచాయతీ దిగువ మల్లవరం దళితులకు 20 మందికి జగనన్న పట్టాలు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు సర్వే చేసి ఇంటి స్థలం హద్దురాళ్ళు నాటాలి.

5) వెంకటాపురం పంచాయతీ తిమ్మయ్య గుంట దళితవాడకు స్మశానం స్థలం లేకపోవడంతో ప్రస్తుతం డ్రైనేజ్ కాలువ లో శవాలను పూడ్చుకుంటున్నారు. వెంటనే వేరే చోట స్మశాన స్థలం కేటాయించాలి. ఆ గ్రామంలో కాపురం ఉన్న పెళ్లయిన జంటలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలి. కుర కాలువ అర్సపాలెం వద్ద ఇచ్చిన ఇంటి పట్టాలకు స్థలాలు చూపించాలి.

6) కరకంబాడి ఎర్రగుట్ట సర్వేనెంబర్ 153/1 లో సుమారు 2 వేల మంది ఇండ్లు లేని పేదలు గుడిసెలు వేసుకొని కాపురాలు ఉన్న ఇండ్లను ఖాళీ చేపించారు. కరకంబాడి పంచాయతీ పరిధిలో ఇండ్లు లేని అర్హులైన పేదలకు 3 సెంట్లు చొప్పున ఇవ్వాలి. ఎర్రగుట్ట భూ ఆక్రమణ దారుడు తెలుగుదేశం పార్టీ నాయకుడు సిద్ధుల రవి నుండి భూమిని మైనింగ్ తరలించకుండా కాపాడి ఆ భూమిని పేదలకు మాత్రమే పంచాలి.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగెరి పుల్లయ్య, ప్రాంతీయ కమిటీ కన్వీనర్ హరినాథ్, సీనియర్ నాయకులు వెంకటరమణ, శివానందం, ఎంపీటీసీ సభ్యురాలు రాజేశ్వరి, రేణిగుంట కార్యదర్శి ఈశ్వరమ్మ, కృష్ణ, రూరల్ కార్యదర్శి సెల్వరాజ్, తారకరామ నగర్ కార్యదర్శి సత్య శ్రీ, రాజశేఖర్, సుజాతమ్మ, దీప తదితరులు పాల్గొన్నారు.

# సదరన్ క్యాంపులో దివ్యాంగులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి





## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 27**

కనిగిరి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సదరన్ రీ వెరిఫికేషన్ క్యాంపును అధికారులు ఏర్పాటు చేశారు. గతంలో సదరన్ సర్టిఫికెట్ల ఆధారంగా అంగవైకల్యంపై మంజూరు చేసిన పెన్షన్ల పునః పరిశీలన కోసం ఈ రి వెరిఫికేషన్ క్యాంప్ గత మూడు నెలలుగా కనిగిరిలో జరుగుతుంది. అయితే గురువారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో దివ్యాంగులు రీ వెరిఫికేషన్ క్యాంపుకు తరలివచ్చారు. దివ్యాంగులకు సరైన వసతులు లేకపోవడం, రీ వెరిఫికేషన్ ప్రక్రియ తీవ్ర జాప్యం కావడంతో వారు ఇబ్బందులు పడ్డారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కు దివ్యాంగులు తాము పడుతున్న ఇబ్బందులపై ఫిర్యాదు చేయడంతో ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు మున్సిపల్ చైర్మన్ చేరుకొని, దివ్యాంగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోజుకు 150 మంది వరకు దివ్యాంగులు రీ వెరిఫికేషన్ క్యాంపుకు హాజరవుతున్నారన్నారు. అయితే వారికి కూర్చున్నందుకు సరిపడా కుర్చీలు లేక, తాగునీరు మరియు భోజన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీస వసతులను అధికారులు కల్పించుకో పోవడం విచారకరమన్నారు. ఇటీవల గిద్దలూరులో సదరన్ క్యాంప్ కోసం వచ్చిన మహిళ అక్కడే గుండెపోటుతో మృతి చెందిందని, ఇటువంటి పరిస్థితులు కనిగిరిలో పునరావృతం కాకుండా చూసుకోవలసిన బాధ్యత వైద్యులు, అధికారులపై ఉందన్నారు. దివ్యాంగులకు కనీస వసతులు కల్పించి, త్వరితగతిన రీ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా చూడాలని హాస్పిటల్ సూపరిండెంట్ వెంకటసుబ్బయ్యకు సూచించారు.

# రామ్ చరణ్ సమున్నత స్థాయిలో నిలవాలి



**గుడిబండ , మార్చ్ 27 స్వర్ణ సాగరం**

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన సందర్భంగా చిరంజీవి ఫౌండేషన్ మడకశిర ఆధ్వర్యంలో గుడిబండ మండలంలో కొంకల్లు ఆంజనేయ స్వామి దేవస్థానం నందు కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో 52 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడమైనది. ముఖ్య అతిథులుగా పావగడ బ్లడ్ శశికళ మరియు పిఠాపురం జనసైనికులు పాల్గొని రక్తదానం చేశారు. కాణిపాకం వెండి తెరపై కథానాయకుడిగా తనదైన శైలిని ఆవిష్కరిస్తున్న రామ్ చరణ్ జన్మదిన వేడుకలు. రామ్ చరణ్ కు చింతన, సమాజం పట్ల బాధ్యత రామ్ చరణ్ ఎదుగుదలకు కచ్చితంగా దోహదం చేస్తాయి.తండ్రికి తగ్గ తనయుడు సేవాభావములో బాబాయితో సరితూగే వ్యక్తి ఆటు సినీ రంగం మరియు సేవారంగంలో నూ పెద్దలను గౌరవించడం లో ఆయన ఒక శిఖరం రామ్ చరణ్ గ్లోబల్ స్టార్ గా సినీ రంగంలో తనదైన శైలిలో అనేక పాత్రలను పోషిస్తూ గొప్ప పేరు ప్రతిష్టను సంపాదించుకోవడంతో పాటు ఇంకా ఉన్నత స్థాయికి వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆ భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని సమున్నత స్థాయిలో నిలవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత అధ్యక్షులు ఇటికేపల్లి నాగరాజు మరియు సభ్యులు శాంతి కుమార్, జానీ,బసవరాజ్, రఘు,పవన్, రమణ,ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

# మందలపల్లి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది

## గ్రామాలలో ప్రజలు ప్రశాంతంగా జీవించండి

**గుడిబండ స్వర్ణ సాగరం మార్చి 27**



మండలంలోని మందలపల్లి గ్రామంలో గురువారం రాత్రి ఎస్సై రాజకుల్లాయప్ప ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన చేపట్టారు.అందులో భాగంగా ఎస్సై మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలన సైబర్ నేరాలు వాహన కొత్త చట్టాలు పిఓసి ఎస్ఓ తదితర వాటిపై అవగాహన కల్పించారు. మండలంలో ఎక్కడైనా మట్కా పేకాట కర్ణాటక మద్యం అమ్మకం తదితర అసాంఘిక కార్యకలాపాల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు సూచించారు. ప్రధానంగా ప్రజలు ఎలాంటి సమస్య అయినా ధైర్యంగా ఎదుర్కొని అధిగమించాలని ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడకూడదని సూచించారు.గ్రామాల్లో అందరూ కలిసిమెలిసి శాంతియుతంగా జీవించాలని సూచించారు. అలాగే వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రమణ పోలీస్ కానిస్టేబుల్ లు వెంకటేష్ నాయక్, మహమ్మద్ రఫీ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టు పనుల ప్రాంతాలను



## ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరా శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ , జలవనురుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు , పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కలిసి పరిశీలించారు

**పోలవరం స్వర్ణ సాగరం**

కాపర్ డ్యాం, డయాఫ్రం వాల్ , వైబ్రో కంప్యాక్షన్ ప్రాంతాలను పరిశీలించిన తదుపరి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం సమావేశం నిర్వహించి, ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎంతో సమన్వయంతో , త్వరితగతిన పూర్తి చేయడానికి అందరూ సహకరించి పని చేయాలని అధికారులకు సన్న హాలు, సలహాలు, సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ,చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్, కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు ,జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, కట్ట సింహ చలం ఐఏఎస్, జెసి ధాత్రి రెడ్డి, ఎస్పీ కిషోర్ , అడిషనల్ ఎస్పీ సూర్యచంద్రరావు , జెడ్పీ చైర్మన్ పద్మ , జంగారెడ్డిగూడెం ఆర్డిఓ రమణ ,పోలవరం డిఎస్పి వెంకటేశ్వరరావు ,డిఎం సివిల్ సప్లై శ్రీలక్ష్మి, డీఎస్ఓ ప్రతాపరెడ్డి , డి సి హెచ్ డాక్టర్ పాల్ ,జిల్లా ఫైర్ ఆఫీసర్ రత్నబాబు ,ఏపీ ఈపీడీసిల్ సాల్మన్ రాజు ,పోలవరం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ,వివిధ శాఖల అధికారులు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ , ఏడు మండలాల జనసేన ప్రెసిడెంట్లు, టిడిపి ప్రెసిడెంట్లు ,బిజెపి ప్రెసిడెంట్లు, ముఖ్య ఎన్డీఏ కూటమి నాయకుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా కటికల వెంకటరత్నం



**కనిగిరి స్వర్ణసాగరం మార్చి27**

వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా వెలిగండ్ల మండలం గుడిపాడు పల్లి గ్రామానికి చెందిన కటికల వెంకటరత్నం నియమితులయ్యారు.ఈ సందర్భంగా కటికల వెంకటరత్నం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర జనరల్ సెక్రటరీగా అవకాశం కల్పించినందుకు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆదర్శప్రాయంగా కోట పట్టణ యువత

## 3000 మంది ముత్యాలమ్మ తల్లి భక్తులకు మజ్జిగ పంపిణీ



**కోట స్వర్ణసాగరం మార్చి 27**

కోట మండలం కోట పట్టణ యువత పలు సేవా కార్యక్రమాలలో ముందుంటూ ఎందరికో ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.ఈ నేపథ్యంలో నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగే తూర్పు కనుపూరు శ్రీ ముత్యాలమ్మ జాతర మహోత్సవం సందర్భంగా జాతరకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో కోట పట్టణ యువత మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటుచేసి సుమారు 3000 మందికి మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కోట యువత మాట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం సమీపించడంతో తూర్పు కనుపూరు శ్రీ శ్రీ ముత్యాలమ్మ జాతరకు విచ్చేస్తున్న భక్తులకు తమ స్నేహితుల సహాయ సహకారంతో మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పలువురు యువత చేస్తున్న మంచి కార్యక్రమాలపై వారిని అభినందిస్తూ అందరూ వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శివాలయం పూజారి నాగరాజు స్వామి,జగదీష్,హరి,సాయి,యం.వి రవి కుమార్,చిన్న,హరి,సన్నీ పాల్గొన్నారు.

# ఏప్రిల్ 3నప్రోహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో 6ద్విచక్ర వాహనాల వేలంపాట

## ప్రొహిబిషన్ %ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వెల్లడి

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం మార్చి 27 మండలం లోని ప్రోహిబిషన్ %ఎక్సైజ్ శాఖ పరిధిలో పట్టుబడిన 6 ద్విచక్ర వాహనాలకుఏప్రిల్ 3 గురువారంఉదయం 10 గంటలకు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రో హి బిషన్ నెల్లూరుఎక్సైజ్శాఖ అనుమతితో వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఇందుకూరుపేట ఇందుకూరుపేట ప్రోహిబిషన్ %ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రెడ్డివిడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.ఆసక్తి గలవారు ఈ వేలం పాటలో 10 శాతం ధరావతు చెల్లించి పాల్గొనవచ్చని తెలిపారు పాటలో పాల్గొనేవారు ఒరిజినల్ ఆధార్ కార్డ్ పాన్ కార్డ్ తదితర వివరాలతోపాటలోపాల్గొనవచ్చని తెలిపారు ఇతర వివరాలకు ఇందుకూరుపేట ప్రోహిబిషన్ %ఎక్సైజ్ స్టేషన్ను సంప్రదించాలని సూచించారు

# అంజలి సూసైడ్ వెనుక ఎవరున్నా ఎంతటి వారున్న వదిలేదు లేదు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**పోలవరం స్వర్ణ సాగరం**

ఐసియూ లో వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్న అంజలి,విధి నిర్వహణలో ఉండగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఫార్మసిస్ట్ అంజలి,రాజమండ్రి కిమ్స్ బొల్లినేని ఆసుపత్రి కి వెళ్లి పరామర్శించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కిమ్స్ రాజమండ్రి లో పనిచేసే దీపక్ అనే సూపర్ వైజర్ టార్చర్ పెట్టాడంతో సూసైడ్ కు యత్నించిన అంజలి, వివరాలు అడిగి తెలుసుకుంటున్న పోలవరం ఎమ్మెల్యే కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని కుటుంబ సభ్యులకు హామీ ఇచిన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజుమీరు అధైర్య పడవద్దు మీకు నేను అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన శాసనసభ్యులుకిమ్స్ వైద్యనిపుణులతో ప్రస్తుత అంజలి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్స్ నీ కోరిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు విషయం గురించి హెూం మినిస్టర్ డిఎస్పి ఫోన్ లో మాట్లాడి ఈ చర్యకు పాల్పడ్డ వారిపై త్వరితగతిన విచారణ జరపాలని కోరారు ఎన్డిఏ కూటమి ప్రభుత్వం లో కచ్చితంగా న్యాయం జరుగుతుంది, ఈ విషయం అవసరమైతే సీఎం దృష్టికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకువెళ్లిన న్యాయం జరిగేలా చూస్తామని కుటుంబానికి , మీడియా ముఖంగా భరోసా కల్పించారుహాస్పిటల్ యాజమాన్యాన్ని వెంటనే నాగ అంజలి ప్రస్తుత పరిస్థితి గురించి బుల్లెట్ విడుదల చేయాలని ఆదేశించారు

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు-ఎమ్మెల్యే ఉగ్ర




**కనిగిరి స్వర్ణ సాగరం మార్చ్ 27**

రంజాన్ పండుగ ముస్లిం సోదరులకు పవిత్రమైనదని కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం కనిగిరి పట్టణంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై సమగ్ర విచారణ చేపట్టాలి

**బడుగు వెంకటేశ్వర్లు**

**కనిగిరి స్వర్ణసాగరం మార్చి 27**



ప్రవీణ్ ప్రగడాల మృతి పై సమగ్ర విచారణ చేపట్టాలిరాజమండ్రిలో పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మృతి పై పలు అనుమానాలు ప్రజల నుండి వ్యక్తం అవుతున్నాయని వీరి మృతి పై సమగ్ర విచారణ జరిపి నిజా నిజాలు బయటపెట్టాలని సిపిఎం హనుమంతునిపాడు మండల ప్రాంతీయ కమిటీ కన్వీనర్ బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో పాస్టర్ పగడాల ప్రవీణ్ బైక్ పై వెళ్తున్న దృశ్యాలు అనంతరం జరిగినటువంటి మన మరణం లో పలు అనుమానాలు ఉన్నాయన్నారు దీని వెనుక వివిధ శక్తులు రాజకీయ కుట్రలు దాగి ఉన్నాయని ప్రజల్లో చర్చ నడుస్తుందన్నారు ఇలాంటి పరిస్థితుల్లో పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మృతిపై ప్రభుత్వమే బాధ్యత తీసుకొని సమగ్ర విచారణ జరిపించి నిజా నిజాలు వెలికి తీసి ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు మృతి కాదు మర్డర్ అనే ప్రచారం జరుగుతుందన్న విషయాన్ని ప్రభుత్వం లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ప్రజా భద్రతకు సామాజిక భద్రతకు ప్రభుత్వం తగిన శ్రద్ధ పెంచాలని రాజకీయ కుట్రలకు తావు లేకుండా వ్యక్తిగత కక్షలు పెంపొందించుకోకుండా రాజకీయ మత ఉన్మాదాలకు స్థానం లేదని నిరూపించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# బిజినెస్

## కేవైసీ నిబంధనలు.. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు ఆర్బీఐ భారీ ఫైన్




దేశంలో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షాక్ ఇచ్చింది. నిబంధనలు పాటించని కారణంగా భారీ ఫైన్ వేసింది. ఈ మేరకు ఆర్బీఐ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కేవైసీకి సంబంధించి 2016లో ఆర్బీఐ జారీ చేసిన మార్గదర్శకాలను పాటించని కారణంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు రూ.75 లక్షల జరిమానా విధించినట్లు ప్రకటనలో వెల్లడించింది. 2023 మార్చి 31న బ్యాంకులో నిర్వహించిన పరిశీలనలో లోపాలను గుర్తించినట్లు పేర్కొంది. కస్టమర్లను రిస్క్‌ల వారీగా విభజించకపోవడం, యునిక్ కస్టమర్ కోడ్ జారీ చేయాల్సిన చోట ఒకే ఐడెంటిఫికేషన్ కోడ్‌ను పలువురికి కేటాయించడం వంటి లోపాలను తాము గుర్తించినట్లు ఆర్బీఐ తెలిపింది.

## సరికొత్త రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 650 ఇదే ధర ఎంతో తెలుసా?



రాయల్ ఎన్‌ఫీల్డ్ కంపెనీ ఎట్టకేలకు తన క్లాసిక్ 650 బైకును లాంచ్ చేసింది. దీని ధరలు రూ. 3.37 లక్షల నుంచి రూ. 3.50 లక్షల (ఎక్స్ షోరూమ్) మధ్య ఉన్నాయి. ఈ బైక్ కోసం బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. డెలివరీలు 2025 ఏప్రిల్ నుంచి మొదలవుతాయి. మొత్తం నాలుగు రంగులలో లభించే.. కొత్త రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 650 బైక్ 648 సీసీ ఇంజిన్ ద్వారా 47 హార్స్ పవర్, 52.3 న్యూటన్ మీటర్ టార్క్ అందిస్తుంది. చూడటానికి స్టాండర్డ్ మోడల్ కంటే భిన్నంగా ఉండే ఈ బైక్.. కొంత షాట్‌గన్ బైకును తలపిస్తుంది. ఫ్యూయెల్ ట్యాంక్ కెపాసిటీ 14.7 లీటర్లు. ఈ బైక్ బరువు 243 కేజీలు. కొత్త రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 650 బైక్.. సాధారణ 350 సీసీ బైకులోని ఫీచర్స్ కాకుండా, ట్రిప్పర్ నావిగేషన్ పాడ్‌తో పాటు డిజి-అనలాగ్ డిస్‌ప్లే పొందుతుంది. %ఖుదీ% ఛార్జర్ కూడా లభిస్తుంది. స్లిప్ అండ్ అసిస్ట్ క్లచ్ ఫీచర్ క్లాసిక్ 650లో ఉంటుంది. అంతే కాకుండా 2025 క్లాసిక్ 650 బైక్ 19/18 ఇంచెస్ ట్యూబ్డ్ వైర్-స్పోక్ వీల్స్ పొందుతుంది.ఖ

## హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ టాప్-10లో అంబానీకి దక్కని చోటు



2025 ఎ హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్-2025 టాప్-10 సంపన్నుల జాబితాలో ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అబానీ స్థానం కోల్పోయారు. గత సంవత్సరంతో పోలిస్తే పెరిగిన అప్పుల కారణంగా అంబానీ సంపద రూ.లక్ష కోట్లు తగ్గింది. దాంతో ఆయన టాప్-10 నిష్క్రమించగా.. ఆసియాలో అత్యంత సంపన్నుడిగా తన స్థానాన్ని ఆయన నిలబెట్టుకున్నారు. ఈ జాబితాలో టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ అత్యంత సంపన్నుడిగా కొనసాగుతున్నారు. ఆయన మొత్తం సంపద ఊహించని విధంగా 82శాతం పెరిగి.. 420 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇక 266 బిలియన్ డాలర్ల సంపదతో అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ రెండోస్థానంలో ఉన్నారు. 242 బిలియన్ డాలర్లతో మెటా సీఈవో జుకర్‌బర్గ్ మూడో స్థానంలో ఉన్నారు. మరో వైపు రూ.3.5లక్షల కోట్ల సంపదతో హెచ్‌సీఎల్‌కు చెందిన రోష్ని నాడార్.. టాప్-10 సంపన్న మహిళల జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆమె తండ్రి శివ్ నాడార్ ఇటీవల హెచ్‌ఎస్‌ఎల్ 47శాతం వాటాను ఆమె పేరిట బదిలీ చేయడంతో ఐదో స్థానానికి చేరుకున్నారు. టాప్-10 జాబితాలో చోటు కోల్పోయిన ముఖేశ్ అంబానీ.. ఆసియాలో సంపన్నుడిగా కొనసాగుతున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇంధన, రిటైల్ వ్యాపారాలతో ఇబ్బందిపడుతున్నది. నష్టాల నేపథ్యంలో రిలయన్స్ గ్రూప్ చైర్మన్ సంపద తగ్గింది. అలాగే, హురున్ జాబితాలో భారత్‌లో అంబానీ కుటుంబం తొలి స్థానంలో నిలిచింది. సంపద 13 శాతం తగ్గినా.. రూ.8.6 లక్షల కోట్లుగా ఉన్నది. ఆ తర్వాత గౌతమ్ అదానీ కుటుంబం రెండో స్థానంలో నిలిచింది. గత సంవత్సరంలో అదానీ నికర విలువ దాదాపుగా రూ.లక్ష కోట్లు పెరిగింది. ప్రస్తుతం అదానీ కుటుంబం ఆస్తులు రూ.8.4లక్షల కోట్లు. రోష్ని నాడార్ కుటుంబం (రూ.3.5లక్షల కోట్లు), సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్‌కు చెంది దిలీప్ సంఘ్వీ కుటుంబం రూ.2.5 లక్షల కోట్లుగా ఉన్నది. ఆయన సంపద 21శాతం పెరగడంతో ఈ జాబితాలో ఐదోస్థానంలో నిలిచారు. అజీమ్ ప్రేమ్‌జీ కుటుంబం (రూ.2.2 లక్షల కోట్లు), కుమార మంగళం బిర్లా కుటుంబం (రూ.2.0లక్షల కోట్లు) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. సైరస్ పూనావాలా కుటుంబం (రూ.2లక్షల కోట్లు), నీరజ్ బజాజ్ ఫ్యామిలీ (రూ.1.6 లక్షల కోట్లు), రవి జైపురియా కుటుంబం (రూ.1.4 లక్షల కోట్లు) , రాధా కిషన్ దమానీ కుటుంబం (రూ.1.4లక్షల కోట్లు)తో టాప్-10లో చోటు దక్కించుకున్నారు. గత సంవత్సరంలో పోలిస్తే బిలియనీర్ల సంఖ్య పెరిగి 284కు చేరింది. గతంలో బిలియనీర్ల జాబితాలో ఉన్న 27 మంది సంపద కోల్పోయినా.. మొత్తం సంపన్నుల సంఖ్య పెరగడం విశేషం. వీరి వద్ద మొత్తం ఉన్న సంపద రూ.98లక్షల కోట్లు. 90 మంది బిలియనీర్లతో ముంబయి అగ్రస్థానంలో కొనసాతున్నది. 'బిలియనీర్స్ క్యాపిటల్ ఆఫ్ ఆసియా' టైటిల్‌ని ముంబయి కోల్పోగా.. చైనాలో షాంఘై నగరం దక్కించుకున్నది.

## మూడో కంటికి చిక్కని 'సిగ్నల్'




వాట్సాప్ మాదిరిగానే.. అమెరికాలో 'సిగ్నల్' అనే మెసేజింగ్ యాప్‌ను చాటింగ్ చేయడానికి ఉపయోగిస్తారు. తాజాగా ఈ యాప్ నుంచే యెమెన్ వైమానిక దాడులకు సంబంధించిన ప్రణాళికలు బయటకు పొక్కాయి. ఈ నేపథ్యంలో ఈ యాప్ కోసం ఆరా తీసేవాళ్లు పెరిగిపోయారు. ఇంతకీ ఈ యాప్ ఏమిటి?, దీనిని ఎవరు ప్రారంభించారు?.. అమెరికా అధ్యక్ష భవనం సిబ్బంది ఈ యాప్‌ను వినియోగించడానికి ఏమైనా ప్రత్యేకత ఉందా?.. వివరాల్లోకి వెళ్తే.. సిగ్నల్ అనేది మెసేజింగ్ యాప్. దీనిని 'మోక్సీ మార్లిన్‌స్పైక్' రూపొందించారు. సిగ్నల్ యాప్ ద్వారా టెక్ట్స్ మెసేజస్, ఫోటోలు, రికార్డ్స్ వంటివి షేర్ చేసుకోవచ్చు. వాట్సాప్ తరహాలోనే మెసేజ్ పంపిన వారు, రిసీవ్ సీగేసుకున్న వారు మాత్రమే సందేశాలను చూడగలరు. ఒక నిర్ణీత సమయం తరువాత సమాచారం కనిపించకుండా చేసే ఆప్షన్ కూడా ఇందులో ఉంది. మూడో మనిషి చూడటానికి అవకాశం లేదు. అయితే.. సిగ్నల్‌కు వాట్సాప్ కంటే అత్యంత సురక్షితమైనదనే ప్రచారం ఉంది. సురక్షితమైన యాప్ కావడంవల్లే అమెరికాలోని ఫెడరల్ అధికారులు, వైట్‌హౌజ్ సిబ్బంది దీనిని ఉపయోగిస్తుంటారు. సిగ్నల్ మెసేజింగ్ యాప్‌ను ప్రపంచవ్యాప్తంగా.. ఏడు కోట్లమంది ఉపయోగిస్తున్నట్లు(ఇప్పటిదాకా డౌన్‌లోడ్లు) గణాంకాలు చెబుతున్నాయి. దీనిని ఎక్కువ మంది ఉపయోగించడానికి ప్రధాన కారణం.. ఇది సాధారణ వాట్సాప్, మెటా మెసెంజర్ కంటే కూడా సురక్షితమైనది కావడమనే ముద్రపడిపోవడం.

**లీక్ ఇలా..**

యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులపై.. దాడికి సంబంధించిన వ్యూహాలను రహస్యంగా 'సిగ్నల్' యాప్ గ్రూప్‌చాట్‌లో చర్చిస్తూ 'జెఫ్రీ గోల్డ్‌బర్గ్' అనే సీనియర్ పాత్రికేయుడిని ఆ గ్రూప్‌లో చేర్చుకున్నారు. ఆ తరువాత కీలక సమాచారం లీక్ అయ్యి రచ్చ రాజేసింది.

# స్పోర్ట్స్

## లఖ్‌నవూ 'సూపర్' విజయం
## చెలరేగిన పూరన్
## శార్దూల్‌కు నాలుగు వికెట్లు




**ఐపీఎల్‌లోనే భీకర బ్యాటింగ్ లైనప్.. పైగా గతేడాది ఇదే లఖ్‌నవూ జట్టుపై 9.4 ఓవర్లలో 167 రన్స్ బాదిన సన్‌రైజర్స్ వామ్మో అనిపించింది. దీంతో ఇప్పుడు 300 స్కోరు ఖాయమేనా? అనే విశ్లేషణలు కూడా వినిపించాయి. కానీ ఈసారి ఉప్పల్‌లో సీన్ మారింది. టాస్ గెలిచిన పంత్ ప్రత్యర్థిని బ్యాటింగ్‌కు ఆహ్వానించడమే కాదు.. వారెంత కొట్టినా తాము ఛేదించగలమంటూ సవాల్ విసిరాడు. పేసర్ శార్దూల్ (4/34) ఆరంభంలోనే ఎస్ఆర్‌హెచ్ బ్యాటర్లకు ముకుతాడు వేయగా, వీర బాదుడు మీకే కాదు.. మాకూ వచ్చంటూ నికోలస్ పూరన్ 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీతో ఓటమిని కళ్లముందుంచాడు. ఓపెనర్ మార్ష్ కూడా సహకరించడంతో లఖ్‌నవూ గట్టిగానే ప్రతీకారం తీర్చుకుంది.**

**హైదరాబాద్:** ప్రత్యర్థి జట్లపై విరుచుకుపడే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు సొంత మైదానంలో షాక్ తగిలింది. రాజస్థాన్‌తో మ్యాచ్‌లో 286 రన్స్ చేసిన జోష్‌లో ఉన్న ఆ జట్టును లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ నేలకు దించింది. గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ షో కనబర్చిన లఖ్‌నవూ 5 వికెట్ల తేడాతో గెలిచింది. పేసర్ శార్దూల్ ఠాకూర్ 4 వికెట్లతో అదరగొట్టగా, బ్యాటింగ్‌లో నికోలస్ పూరన్ (26 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సర్లతో 70) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ముందుగా సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగులు చేసింది. హెడ్ (28 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 47), అనికేత్ (13 బంతుల్లో 5 సిక్సర్లతో 36), నితీశ్ (28 బంతుల్లో 2 ఫోర్లతో 32), క్లాసెన్ (17 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 26) రాణించారు. ఛేదనలో లఖ్‌నవూ 16.1 ఓవర్లలోనే 5 వికెట్లకు 193 పరుగులు చేసి గెలిచింది. మార్ష్ (31 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 52), సమద్ (8 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 22 నాటౌట్) ఆకట్టుకున్నారు. కమిన్స్‌కు 2 వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా శార్దూల్ ఠాకూర్ నిలిచాడు.

**పూరన్ పూనకం:** ఛేదనలో రైజర్స్ బౌలర్లను పూరన్ ఆడేసుకున్నాడు. ఓపెనర్ మార్క్రమ్ (1) మరోసారి విఫలమైనా.. మరో ఓపెనర్ మార్ష్‌తో కలిసి పూరన్ స్కోరును రాకెట్ వేగంతో ముందుకు తీసుకెళ్లాడు. రెండో ఓవర్‌లోనే క్రీజులోకి వచ్చిన పూరన్ ప్రతీ బంతిని బాదడమే లక్ష్యంగా చెలరేగాడు. మూడో ఓవర్‌లో 4,6,6తో 17 రన్స్ రాబట్టగా.. తర్వాతి ఓవర్‌లో మార్ష్ రెండు సిక్సర్లతో 18 రన్స్ అందించాడు. అభిషేక్ ఓవర్‌లో పూరన్ మరో రెండు సిక్సర్లతో లఖ్‌నవూ పవర్‌ప్లేలో 77/1 స్కోరుతో మెరుగైన స్థితిలో నిలిచింది. పూరన్ తన జోరును కొనసాగిస్తూ ఏడో ఓవర్‌లో 6,6,4తో 18 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. తాజా సీజన్‌లో ఇదే ఫాస్టెస్ట్. అయితే పూరన్ తుఫాన్ ఆటకు కమిన్స్ 9వ ఓవర్‌లో ఎల్బీతో బ్రేక్ వేశాడు. దీంతో రెండో వికెట్‌కు 43 బంతుల్లో 116 పరుగులు మెరుపు భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత మార్ష్ రెండు వరుస ఫోర్లతో 29 బంతుల్లో ఫిఫ్టీని పూర్తి చేసి కమిన్స్‌కే చిక్కాడు. స్వల్ప వ్యవధిలో బదోని (6), పంత్ (15) అవుటైనా అప్పటికే జట్టు విజయం ఖాయమైంది. అబ్దుల్ సమద్ 15వ ఓవర్‌లో 4,6.. 16వ ఓవర్‌లో 6,4తో ఫినిషింగ్ టచ్ ఇవ్వడంతో మరో 23 బంతులుండగానే మ్యాచ్ ముగిసింది.

**కట్టడి చేశారు:** టాస్ గెలిచిన లఖ్‌నవూ కెప్టెన్ పంత్.. రైజర్స్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించడంతో ఇక పరుగుల వరదే అనే భావనలో స్టేడియం హోరెత్తిపోయింది. అయితే పంత్ నమ్మకాన్ని బౌలర్లు వమ్ము చేయలేదు. ఆరంభంలో పేసర్లు శార్దూల్, మధ్య ఓవర్లలో ప్రిన్స్ యాదవ్ విశేషంగా రాణించి రైజర్స్‌ను కట్టడి చేశారు. ఇన్నింగ్స్ చివరి 15 బంతుల్లోనైతే లఖ్‌నవూ ఒక్క బౌండరీ కూడా ఇవ్వలేదు. హెడ్, అనికేత్ బాదుడు రైజర్స్ స్కోరులో కీలకంగా నిలిచింది. మూడో ఓవర్‌లో పేసర్ శార్దూల్ వరుస బంతుల్లో ఓపెనర్ అభిషేక్ (6), గత మ్యాచ్ సెంచరీ హీరో ఇషాన్‌ను గోల్డెన్ డకౌట్ చేసి రైజర్స్‌కు ఝలకిచ్చాడు. అయినా మరో ఓపెనర్ హెడ్ మాత్రం దూకుడు ఆపలేదు. తర్వాతి ఓవర్‌లోనే 6,6,4తో 18 రన్స్ రాబట్టాడు. ఆరో ఓవర్ తొలి బంతికి హెడ్ ఇచ్చిన సులువైన క్యాచ్‌ను పూరన్ వదిలేయగా.. ఐదో బంతికి క్లిష్టమైన రిటర్న్ క్యాచ్‌ను స్పిన్నర్ బిష్ణోయ్ అందుకోలేకపోయాడు. పవర్‌ప్లేలో రైజర్స్ 62/2తో నిలిచింది. ఇక హెడ్ మరింత ప్రమాదకరంగా మారకముందే 8వ ఓవర్‌లో ఫుల్లర్ లెంగ్త్ బాల్‌తో పేసర్ ప్రిన్స్ బౌల్డ్ చేశాడు. అప్పటికే మూడో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యం జత చేరింది. అనంతరం పరుగులు కూడా నెమ్మదించగా, క్రీజులో ఉన్న నితీశ్ ఆచితూచి ఆడాడు. అలాగే 11వ ఓవర్‌లో అతను అంపైర్ కాల్‌తో ఎల్బీ నుంచి తప్పించుకున్నాడు. స్పిన్నర్ దిగ్వేష్ ఓవర్‌లో సిక్సర్ బాదిన క్లాసెన్ అనూహ్యంగా రనౌటయ్యాడు. 12వ ఓవర్‌లో నితీశ్ రిటర్న్ క్యాచ్‌ను అందుకునే క్రమంలో ప్రిన్స్ చేతికి తగిలిన బంతి నాన్‌స్ట్రయిక్ ఎండ్‌లో వికెట్లను గిరాటేయడంతో క్లాసెన్ పెవిలియన్‌కు చేరాల్సి వచ్చింది. అటు ఒత్తిడికి లోనైన నితీశ్ భారీ షాట్‌కు వెళ్లి బిష్ణోయ్ ఓవర్‌లో బౌల్డయ్యాడు. అయితే ఎవరి అంచనాలో లేని అనికేత్ మాత్రం 15, 16వ ఓవర్లలో రెండు వరుస సిక్సర్లతో స్కోరును పరిగెత్తించాడు. అదే జోరులో మరో షాట్‌కు వెళ్లి మిల్లర్‌కు చిక్కాడు. ఆ వెంటనే అభినవ్ (2)ను శార్దూల్ అవుట్ చేశాడు. ఇక కమిన్స్ (4 బంతుల్లో 3 సిక్సర్లతో 18) తానెదుర్కొన్న తొలి మూడు బంతులను సిక్సర్లుగా మలిచి అదుర్స్ అనిపించినా నాలుగో బంతికి వెనుదిరిగాడు. ఇక 19వ ఓవర్‌లో శార్దూల్ మూడు పరుగులే ఇచ్చి షమి (1)ని వెనక్కి పంపి 4 వికెట్లను పూర్తి చేసుకోగా, ఆఖరి ఓవర్‌లో అవేశ్ ఏడు పరుగులే ఇవ్వడంతో రైజర్స్ స్కోరు 200లోపు ముగిసింది.

### స్కోరుబోర్డు

**సన్‌రైజర్స్**: హెడ్ (బి) ప్రిన్స్ 47, అభిషేక్ (సి) పూరన్ (బి) శార్దూల్ 6, ఇషాన్ (సి) పంత్ (బి) శార్దూల్ 0, నితీశ్‌కుమార్ (బి) బిష్ణోయ్ 32, క్లాసెన్ (రనౌట్) 26, అనికేత్ (సి) మిల్లర్ (బి) రాఠి 36, అభినవ్ (సి) సమద్ (బి) శార్దూల్ 2, కమిన్స్ (సి) రాఠి (బి) అవేశ్ 18, హర్షల్ (నాటౌట్) 12, షమి (సి) బదోని (బి) శార్దూల్ 1, సిమర్జీత్ (నాటౌట్) 3, ఎక్స్‌ట్రాలు: 7బీ మొత్తం: 20 ఓవర్లలో 190/9బీ లఖ్‌నవూ: మిచెల్ మార్ష్ (సి) నితీశ్ (బి) కమిన్స్ 52, మార్క్రమ్ (సి) కమిన్స్ (బి) షమి 1, నికోలస్ పూరన్ (ఎల్బీ) కమిన్స్ 70, రిషభ్ పంత్ (సి) షమి (బి) హర్షల్ 15, ఆయుష్ బదోని (సి) హర్షల్ (బి) జంపా 6, డేవిడ్ మిల్లర్ (నాటౌట్) 13, అబ్దుల్ సమద్ (నాటౌట్) 22, ఎక్స్‌ట్రాలు: 14బీ మొత్తం: 16.1 ఓవర్లలో

## 300 సాధ్యమే.. లక్నో బ్యాటింగ్ ఆర్డర్ కూడా ప్రమాదకరమైందే




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో తమ ఆరంభ మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ అదరగొట్టింది. విధ్వంసకర బ్యాటింగ్‌కు మారుపేరుగా మారిన ఈ జట్టు.. రాజస్తాన్ రాయల్స్‌పై 286 పరుగుల స్కోరు నమోదు చేసింది. ఇక తదుపరి మ్యాచ్‌లో భాగంగా గురువారం లక్నో సూపర్ జెయింట్స్‌తో రైజర్స్ తలపడనుంది. ఈ నేపథ్యంలో సొంతమైదానం ఉప్పల్ చెలరేగి ఆడే సన్‌రైజర్స్.. 300 పరుగుల మార్కును అందుకుంటుందా? అనే చర్చ జరుగుతోంది. ఈ విషయంపై సన్‌రైజర్స్ ఫాస్ట్ బౌలింగ్ కోచ్ జేమ్స్ ఫ్రాంక్లిన్ స్పందించాడు.

**300 సాధ్యమే..**

"ఇలా జరగదని.. నేను ఎన్నటికీ చెప్పను. ఈ సీజన్‌లో ఇప్పటికే రెండు మ్యాచ్‌లలో 230, 240 స్కోర్లు దాటాయి. కాబట్టి తాజా ఎడిషన్‌లో 300 పరుగుల మార్కు దాటినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మా జట్టు ఈ స్కోరుకు దగ్గరగా వచ్చింది. కాబట్టి.. 300 స్కోరు అనే మాటను కొట్టిపారేయలేం" అని రైజర్స్- లక్నో మ్యాచ్‌కు ముందు ఫ్రాంక్లిన్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

**లక్నో బ్యాటింగ్ ఆర్డర్ కూడా ప్రమాదకరమైందే**

అదే విధంగా లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటింగ్ ఆర్డర్ గురించి ప్రస్తావన రాగా... "ఎల్ఎస్‌జీ బ్యాటింగ్ విభాగం ప్రమాదకరమైనది. ఆ జట్టులో టాపార్డర్ బ్యాటర్లు అద్భుతమైన ఆటగాళ్లు. వారిని ఎదుర్కోవాలంటే మూస తరహా వ్యూహాలు సరిపడవు. మేము కాస్త సృజనాత్మకంగా ఆలోచించాల్సి ఉంటుంది. వారి బ్యాటర్లను కట్టడి చేయడానికి మా బౌలింగ్ విభాగం బాగానే కష్టపడాల్సి ఉంటుంది" అని జేమ్స్ ఫ్రాంక్లిన్ చెప్పుకొచ్చాడు. కాగా కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌తో పాటు టీమిండియా స్టార్ మహ్మద్ షమీ, హర్షల్ పటేల్, సిమ్రన్‌జిత్ సింగ్‌లతో సన్‌రైజర్స్ పేస్ దళం పటిష్టంగా ఉంది. మరోవైపు లక్నో జట్టులో ఐడెన్ మార్క్రమ్, మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్, కెప్టెన్ రిషభ్ పంత్, డేవిడ్ మిల్లర్ రూపంలో పవర్ హిట్టర్లు ఉన్నారు. ఇక ఐపీఎల్ తాజా ఎడిషన్‌లో తమ తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ గెలుపొందగా.. లక్నో మాత్రం పరాజయాన్ని చవిచూసింది. విశాఖపట్నంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన పోరులో ఒక్క వికెట్ తేడాతో పరాజయం పాలైంది.


ఐపీఎల్-2025లో సన్‌రైజర్స్ జట్టు

ట్రవిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీశ్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్, అనికేత్ వర్మ, అభినవ్ మనోహర్, ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), సిమర్‌జీత్ సింగ్, హర్షల్ పటేల్, మహ్మద్ షమీ, సచిన్ బేబి, జయదేవ్ ఉనాద్కట్, జీషన్ అన్సారీ, ఆడం జంపా, వియాన్ ముల్డర్, రాహుల్ చహర్, కమిందు మెండిస్, అథర్వ టైడే, ఈషన్ మలింగ



# యాక్షన్ థ్రిల్లర్‌గా మమ్ముట్టి 'బజూక' ట్రైలర్

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి చాలా రోజుల తర్వాత మళ్లీ కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బజూక' ఈ సినిమాకు దీనో డెన్నిస్ దర్శకత్వం వహిస్తుండగా.. థియేటర్ ఆఫ్ డ్రీమ్స్, వై నాట్ స్టూడియోస్ బ్యానర్‌లపై డేవిన్ కురియకోస్, జిను వి అబ్రహం, విక్రమ్ మెహ్రా, సిద్ధార్థ్ ఆనంద్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఇందులో కీలక పాత్రల్లో నటిస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను చూస్తే ఇది సీరియల్ కిల్లర్‌ను చేధించే కథాంశంతో రాబోతున్నట్లు తెలుస్తుంది. ట్రైలర్‌లో మమ్ముట్టి స్టైలిష్ లుక్‌లో, తీవ్రమైన యాక్షన్ సన్నివేశాలతో కనిపించారు.





# వ్యాపారవేత్త కూతురితో ప్రభాస్ పెళ్లి?

టాలీవుడ్ యంగ్ రెబల్ స్టార్ పెళ్లి గురించి ఎప్పటి నుంచో చర్చ నడుస్తోంది. ఇప్పటికే ప్రభాస్ పెళ్లి గురించి చాలాసార్లు వార్తలొచ్చాయి. కానీ అవన్నీ కేవలం రూమర్స్‌గానే మిగిలిపోయాయి. కొన్ని నెలల గ్యాప్ తర్వాత మళ్లీ ప్రభాస్ పెళ్లి గురించి మొదలైంది. త్వరలోనే ఆయన ఓ ఇంటివాడు కాబోతున్నారని నెట్టింట తెగ వైరలవుతోంది. అంతేకాదు రెబల్ స్టార్ పెద్దమ్మ శ్యామలా దేవి అప్పుడే పెళ్లి పనులతో బిజీగా ఉన్నారని టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రభాస్ అన్న పెళ్లి కోసం ఎంతోమంది ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే మరోసారి ప్రభాస్ పెళ్లి వార్తల నేపథ్యంలో తాజాగా ఆయన టీమ్ స్పందించింది. ప్రభాస్ మ్యారేజ్ గురించి వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలేనని కొట్టి పారేశారు. ఓ బిజినెస్‌మెన్ కుమార్తెను పెళ్లి చేసుకోబోతున్నారంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ఈ వార్తలపై ఆయన టీమ్‌ను సంప్రదించగా.. ఎలాంటి ఊహగానాలు నమ్మవద్దని రెబల్ స్టార్ అభిమానులకు సూచించారు. గతంలో ప్రభాస్ పెళ్లి గురించిన వచ్చిన రూమర్స్ అందరి దృష్టిని ఆకర్షించాయి. అతను తన బాహుబలి నటి అనుష్క శెట్టితో రిలేషన్‌షిప్‌లో ఉన్నాడని చాలాసార్లు రూమర్స్ వినిపించాయి. ఆ తర్వాత ఈ వార్తలను నటీనటులిద్దరూ ఖండించారు. తాము మంచి స్నేహితులమని క్లారిటీ ఇచ్చారు. ఇక సినిమాల విషయానికొస్తే ప్రభాస్ ప్రస్తుతం దర్శకుడు మారుతీ దర్శకత్వంలో ది రాజా సాబ్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదల కావాల్సి ఉండగా.. వాయిదా పడింది. ఆ తర్వాత దర్శకుడు హను రాఘవపూడి డైరెక్షన్‌లో ఫౌజీ, సందీప్ రెడ్డి వంగాతో స్పిరిట్, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో కల్కి – 2, ప్రశాంత్ నీల్‌తో సలార్ 2: శౌర్యంగ పర్వం సినిమాలను చేయనున్నారు.ఖ



# లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ వార్నింగ్స్‌పై 'సల్మాన్ ఖాన్' రియాక్షన్

తనకు వస్తున్న హత్య బెదిరింపుల గురించి బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ స్పందించారు. తను నటించిన కొత్త సినిమా సికిందర్ ప్రమోషన్స్‌లో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొంత కాలంగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి చంపేస్తామని సల్మాన్‌కు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. ఆయన ఇంటి ముందు వారు కాల్పులు కూడా జరిపారు. ఏదోరోజు ఆయనపై తప్పకుండా పగ తీర్చుకుంటామని వారు గట్టిగానే హెచ్చిరించారు. అయితే, తాజాగా ఈ బెదిరింపులపై సల్మాన్ స్పందించారు. సినిమా షూటింగ్స్ వల్ల ఎప్పుడూ కూడా సల్మాన్ చాలా ప్రయాణాలు చేస్తుంటారు. ఈ క్రమంలో ఆయనకు ప్రభుత్వం కూడా గట్టిగానే భద్రత కల్పించింది. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ హెచ్చరికలపై ఆయన ఇలా స్పందించారు. 'నేను ఎక్కువగా దేవుడిని నమ్ముతాను. నా జీవితం ఆయన చేతుల్లోనే ఉంది. ఆయుష్షు ఎంత వరకు ఆ దేవుడు ఇచ్చాడో అంత వరకు మాత్రమే జీవిస్తాను. ఇదంతా దేవుడి ఇష్టం. గట్టి భద్రత కల్పించారు. ఒక్కోసారి ఇది కూడా పెను సవాలుగా అనిపిస్తుంది. ఏదేమైనా ఆందోళనగా ఉన్నప్పటికీ మన చేతిలో ఏమీ ఉండదు.' అని ఆయన అన్నారు. సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో సికిందర్ చిత్రాన్ని దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తెరకెక్కించారు. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించింది. రంజాన్, ఉగాది సందర్భంగా మార్చి 30న థియేటర్స్‌లోకి రానుంది. 2023లో విడుదలైన 'టైగర్ 3' తర్వాత సల్మాన్ నటించిన సినిమా ఇదే కావడంతో ఆయన ఫ్యాన్స్ సికిందర్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వస్తోన్న తరుణంలో సికిందర్ పబ్లిక్ ఈవెంట్స్‌లలో ఆయన పాల్గొనడం లేదు.